@vaartanews @mvnewstv

మన మీ..
# వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక

www.mivaartanews.com
TGBIL/25/A0512

శనివారం
10 అక్టోబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్
MANA MI VARTA NEWS

సంపుటి : 02
సంచిక :99
పేజీలు : 12 వెల : 5/-




PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE

# అదృష్టం ఎవరిని వరించేనో!



- గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవులపై ఆశావహుల గట్టి పోటీ
- వచ్చే నెలలో ఖాళీ కానున్న 3 గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలపై ఇప్పటి నుంచే ఆశావహులు మంతనాలు
- ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం సహా హైకమాండ్‌తోనూ లాబీయింగ్
- గోరటి వెంకన్న, బస్వరాజు సారయ్య, బొగ్గారపు దయానంద్ పదవీకాలం ముగియనుంది.
- రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు నేతలకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల నుంచి పోటీ చేసేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం అవకాశం
- పద్మశాలి వర్గంలో పదవి ఎవరికో మరి!

హైదరాబాద్

ఈ సంవత్సరం నవంబర్‌లో 3 గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. గోరటి వెంకన్న, బస్వరాజు సారయ్య, బొగ్గారపు దయానంద్ పదవీకాలం ముగియనుంది. ఈ 3 ఎమ్మెల్సీ పదవుల కోసం కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల సంఖ్య భారీగా పెరుగుతోంది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవులు దక్కించుకోవడంలో పార్టీకి చేసిన సేవలు, సామాజిక ప్రాతినిధ్యం, రాజకీయ అనుభవం, నాయకత్వంతో ఉన్న సమన్వయం వంటి అంశాలు కీలకం కానున్నాయి. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు నేతలకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల నుంచి పోటీ చేసేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం అవకాశం కల్పించింది. దీంతో గవర్నర్ కోటా - మిగతా9లో

# "ఓట్ల దొంగతనం" జరుగుతోంది

- "ఓట్ల దొంగతనం"పై రాష్ట్రపతికి ఫిర్యాదు చేసిన విపక్షాలు
- ఆరోపణలకు ఆధారాలు సమర్పించాలని రాష్ట్రపతి కోరినట్లు వెల్లడించిన రాహుల్
- ప్రధాని, హోంమంత్రి, సీఈసీ ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నారని ఆరోపణ
- సీఈసీ రాజీనామా చేయాలని, బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు జరపాలని డిమాండ్
- సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిన విపక్ష కూటమి





## నీట్ విధానంలో మరిన్ని సంస్కరణలు

- నీట్ పరీక్ష నిర్వహణలో కీలక మార్పులు చేయాలి
- పరీక్షను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలి
- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కీలక సిఫార్సులు చేసింది.
- ఇక్కడ ఎన్టీఏ పార్లమెంటుకు (లోక్‌సభ, రాజ్యసభ) జవాబుదారీగా ఉండేలా చట్టపరమైన వ్యవస్థ

# భూ వివాద రహిత తెలంగాణే లక్ష్యం

- రాష్ట్రాన్ని 7 జోన్లుగా విభజించి రీసర్వే
- రాష్ట్రంలో భూవివాదాల పరిష్కారానికి 125 ఏళ్ల తర్వాత సమగ్ర రీసర్వే చేపట్టారు.
- రాష్ట్రాన్ని 7 జోన్లుగా విభజించి, నవంబర్ నాటికి తొలిదశ, ఏడాదిన్నరలో మొత్తం సర్వే పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.
- సర్వే పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు హైదరాబాద్‌లో ప్రత్యేక డాష్ బోర్డు ఏర్పాటు
- ఎవరైనా అధికారులు రీసర్వే పేరుతో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు



హైదరాబాద్

తెలంగాణలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడమే ధ్యేయంగా ప్రభుత్వం సమగ్ర భూ పునఃసర్వేపై దృష్టి సారించింది. సుమారు 125 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో చేపట్టిన ఈ రీసర్వేను ఏడాదిన్నరలో పూర్తి చేయాలని రెవెన్యూ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. సర్వేలో వేగం - మిగతా9లో

# జెన్ జీకి భయపడుతున్న కేంద్రం

- అందుకే దిల్లీని కోటలా'- నిరసనల వేళ సీజేపీ విమర్శలు
- రాజధానిలో ఇంటర్నెట్ బంద్!
- సీఈసీ రాజీనామాను డిమాండ్ చేస్తూ అక్టోబర్ 10న దిల్లీ జంతర్ మంతర్ వద్ద సీజేపీ భారీ నిరసనలకు సిద్ధమైంది. తమకు భయపడి కేంద్రం ఆంక్షలు విధిస్తోందని ఆరోపించింది.
- మెట్రో, రైళ్లపై ఆంక్షలు- సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు






## ఏ రంగంలోనూ గుత్తాధిపత్యాన్ని భారత్ అనుమతించదు

- ఫ్రీ మార్కెట్‌లో వినియోగదారులు తమకు నచ్చిన సేవలను ఎంచుకుంటారు
- వారికి పలు ఆప్షన్లను అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ బాధ్యత
- కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా



## నోబెల్ శాంతి బహుమతి రాకపోవడంతో.. ట్రంప్ అసహనం

- నోబెల్ శాంతి పురస్కారం దక్కకపోవడంపై ట్రంప్ అసంతృప్తి
- విజేత నవీ పిళ్ళైను విమర్శిస్తూ చేసిన పోస్టును రీషేర్

# కిటకిటలాడుతున్న బస్టాండ్‌లు



- దసరా సందర్భంగా సొంతూళ్లకు ప్రజలు
- దసరా సందర్భంగా హైదరాబాద్‌లోని బస్టాండ్‌లలో రద్దీ నెలకొంది
- వివిధ జిల్లాలతోపాటు ఏపీకి వెళ్లే ప్రయాణికులతో నగరంలోని బస్టాండ్‌లు కిటకిటలాడుతున్నాయి.
- ఈనెల 20వ తేదీ నుంచి 26 వరకు ప్రయాణికుల తిరుగు ప్రయాణం కోసం బస్సులను ఏర్పాటు
- రాష్ట్రవ్యాప్తంగా 7 వేల ప్రత్యేక బస్సులను నడుపుతోంది.

హైదరాబాద్

హైదరాబాద్‌లో పలు బస్టాండ్‌లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. దసరా సెలవుల నేపథ్యంలో నగరవాసులు తమ సొంతూళ్లకు పయనమవుతున్నారు. ఫలితంగా వివిధ జిల్లాలతోపాటు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లే వారితో బస్టాండ్‌లలో రద్దీ నెలకొంది. పండుగ సందర్భంగా - మిగతా9లో

# నగరంలో ట్రాఫిక్‌కు చెక్

- పీఆర్‌టీపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు..
- క్యూర్ పరిధిలో రద్దీ ప్రాంతాల్లో పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ వ్యవస్థ ఏర్పాటు
- మెట్రో, ఎంఎంటీఎస్, బస్ స్టేషన్లను అనుసంధానించేలా పీఆర్‌టీ వ్యవస్థకు రూపకల్పన
- ప్రపంచంలోని అత్యుత్తమ పీఆర్‌టీ వ్యవస్థలను అధ్యయనం చేసి నివేదిక అందించాలి
- కేబీఆర్ పార్క్ చుట్టూ వన్‌వే విధానం అమలు ద్వారా వాహనాల రాకపోకలు సజావుగా సాగేలా చర్యలు
- భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నగరంలో ప్రజా రవాణా, రహదారుల అభివృద్ధి, నీటి నిర్వహణకు సంబంధించి సమగ్ర ప్రణాళికలతో ముందుకు వెళ్లాలి



హైదరాబాద్

భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణా వ్యవ స్థను మెరుగుపరచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. క్యూర్ పరిధిలో రద్దీ ప్రాంతాల్లో పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ వ్యవస్థ ఏర్పాటుపై సమీక్షించారు. మెట్రో, ఎంఎంటీఎస్, బస్ స్టేషన్లను అనుసంధానించేలా పీఆర్‌టీ వ్యవస్థకు రూపకల్పన చేయాలని సూచించారు. ప్రపంచంలోని అత్యుత్తమ పీఆర్‌టీ వ్యవస్థలను అధ్యయనం చేసి నివేదిక అందించాలని ఆదేశించారు. అలాగే, నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. కేబీఆర్ పార్క్ చుట్టూ వన్‌వే విధానం అమలు ద్వారా - మిగతా9లో

## వ్యాపారానికి కాదు, గుత్తాధిపత్యానికే మేము వ్యతిరేకం

- మోదీ సర్కార్‌పై రాహుల్, ఖర్గే తీవ్ర విమర్శలు
- ప్రతి వ్యాపార సంస్థకు సమాన అవకాశాలు ఉండాలి
- రాజకీయ మద్దతుతో సాగే పెట్టుబడిదారీ విధానానికి చరమగీతం పాడాలి



# సంపాదకీయం

## ఎరుపు రంగులోకి భుగోళం.. సూపర్ డూపర్ ఎలినినో

పసిఫిక్ మహా సముద్రంలో ఏర్పడిన ఎల్ నినో క్రమంగా తీవ్రరూపం దాల్చుతోంది. ఇప్పటికే దీని ప్రభావంతో భారత్ సహా దక్షిణాసియాలో నైరుతి రుతుపవనాల కాలంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యింది. అక్టోబరు నుంచి డిసెంబరు మధ్య ఇది మరింత తీవ్రస్థాయికి చేరుకుంటుందని ఇటీవల ప్రపంచ వాతావరణ సంస్థ హెచ్చరించింది. తాజాగా, అంతర్జాతీయ వాతావరణ నిపుణులు ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తూ.. సూపర్ ఎల్ నినో దెబ్బకు భూగోళం మొత్తం ఎరుపుగా మారిపోయిందని మ్యాప్‌ను షేర్ చేశారు. గతంలో ఎన్నడూ లేనంత తీవ్రస్థాయికి చేరుకుంటోన్న ఎల్ నినో ప్రభావంపై ప్రపంచవ్యాప్తంగా వాతావరణ నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 1950 తర్వాత నమోదుకాబోతున్న అత్యంత బలమైన వాతావరణ పరిణామాలలో ఇది ఒకటి కావచ్చని ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. మానవ తప్పిదాల వల్ల జరుగుతున్న వాతావరణ మార్పుల తీవ్రతను ఈ ఎల్ నినో మరింత పెంచుతుందని ప్రపంచ వాతావరణ సంస్థ వెల్లడించింది. పసిఫిక్ మహాసముద్రం అంతర్భాగంలో దాగివున్న అధిక ఉష్ణోగ్రతలను బయటకు విడుదల చేయడం వల్ల భూగోళంలో అత్యధిక భాగం అసాధారణమైన వేడిని ఎదుర్కొంటుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. రియాన్ మౌ అనే అంతర్జాతీయ వాతావరణ నిపుణుడు మొత్తం భూగోళానికి సంబంధించిన క్లైమేట్ మ్యాప్‌ను సోషల్ మీడియా వేదిక ఎక్స్ (ట్విట్టర్)లో పంచుకుంటూ... భూగోళం అంతా దాదాపుగా ఎరుపు రంగులోకి (తీవ్రమైన వేడికి సూచికగా) మారిపోయిందని పేర్కొన్నారు. "అమెరికా మినహా మిగిలిన ప్రపంచమంతటా ఉష్ణోగ్రతలను విపరీతంగా పెంచుతూ ఈ ఎల్ నినో శీతాకాలంలో కూడా తన 'గరిష్ట ప్రతాపాన్ని' చూపిస్తోంది" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఎల్ నినో తీవ్రత వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు కొనసాగుతుందన్న చిటా అంచనాతో ఆయన కూడా ఏకీభవించారు. మరో శాస్త్రవేత్త జీకే హాస్‌ఫాథర్ స్పందిస్తూ... "ఈ ఏడాది ఎల్ నినో రికార్డులను తిరగరాస్తూ కొత్త గరిష్టాలకు చేరుకుంటోంది.. నినో 3.4 ప్రాంతంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3.4 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా నమోదయ్యాయి. ఇది ఇప్పటివరకు నమోదైన ఏ ఇతర ఎల్ నినో పరిణామం కంటే కూడా అత్యధికం" అని పేర్కొన్నారు. లియోన్ సిమన్స్ అనే మరో నిపుణుడు ఈ పరిణామాన్ని 'సూపర్-డూపర్ ఎల్ నినో' గా అభివర్ణించారు. ప్రపంచ వాతావరణ సంస్థ అంచనాల ప్రకారం.. 2026 చివరి నెలల్లో ప్రపంచంలోని ఎక్కువ భాగంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే చాలా ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ముఖ్యంగా ఎల్ నినో పుట్టకకు కేంద్రమైన మధ్య, తూర్పు ఉష్ణమండల పసిఫిక్ మహాసముద్రంలో అక్టోబర్ నుంచి డిసెంబర్ మధ్య సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రికార్డు స్థాయిలో 3.7 డిగ్రీల సెల్సియస్ (6.7 డిగ్రీల ఫారెన్‌హీట్) ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని నిపుణులు తెలిపారు. సాధారణంగా ఎల్ నినో అనేది సహజంగా సంభవించే 'ఎల్ నినో-సౌత్ ఐసోలేషన్' చక్రంలో భాగమైన ఒక వేడి దశ. ఇది ప్రపంచ వాతావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ప్రతి రెండు నుంచి ఏడేళ్లకు ఒకసారి సంభవించే ఈ వాతావరణ మార్పుల వల్ల ప్రపంచ ఉష్ణోగ్రతలు పెరగడమే కాకుండా, వర్షపాత వ్యవస్థలు దెబ్బతింటాయి. దీనివల్ల కొన్ని ప్రాంతాల్లో తీవ్ర కరువు కాటకాలు, మరికొన్ని ప్రాంతాల్లో తుఫానులు, భారీ వర్షాలు సంభవిస్తాయి. ఈ అసాధారణ పరిస్థితుల వల్ల ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, తీవ్రమైన ఈదురుగాలులు, తీరప్రాంత వరదలు, బీచ్ కోత ప్రమాదాలు చాలా ఎక్కువగా ఉంటాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. పరిస్థితి తీవ్రతను ముందే గ్రహించిన కాలిఫోర్నియా గవర్నర్ గెవిన్ న్యూసమ్, ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు, శీతాకాలపు ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా గత నెలలోనే రాష్ట్ర అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. సమీప కాలంలో ద్రవ్యోల్బణంపై సరఫరా వైపు నుంచి ఒత్తిళ్లు కొనసాగొచ్చని ఆర్బీఐ తెలిపింది. బలహీనమైన నైరుతి రుతుపవనాలు, ఎల్ నినో పరిస్థితులు, అంతర్జాతీయ చమురు ధరల్లో తీవ్ర హెచ్చుతగ్గులు దీనికి కారణమవుతాయని పేర్కొంది. చమురును మినహాయిస్తే ఆహార విభాగంలోని పలు కమోడిటీల ధరల్లో కూడా ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తోంది. కోర్ ద్రవ్యోల్బణం పెరగడం, సీపీఐ బాస్కెట్‌లోని మరిన్ని వస్తువుల ధరలు పెరగడం చూస్తే ద్రవ్యోల్బణం ఒకటి రెండు వస్తువులకు పరిమితం కాకుండా విస్తృతంగా మారే తొలి సంకేతాలు కనిపిస్తున్నాయని ఆర్బీఐ తెలిపింది. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని 2026-27లో సీపీఐ ద్రవ్యోల్బణం 5.2 శాతంగా ఉండొచ్చని ఆర్బీఐ అంచనా వేసింది. రెండో త్రైమాసికంలో 4.9 శాతం, మూడో త్రైమాసికంలో 6.0 శాతం, నాలుగో త్రైమాసికంలో 5.7 శాతంగా ఉండొచ్చని తెలిపింది. 2027-28 తొలి త్రైమాసికంలో ద్రవ్యోల్బణం 5.6 శాతంగా ఉంటుందని అంచనా వేసింది. దీనికి సంబంధించిన రిస్కులు కూడా ఇరువైపులా సమానంగా ఉన్నాయని పేర్కొంది. 2026-27 మొత్తం సంవత్సరానికి కోర్ ద్రవ్యోల్బణం 4.4 శాతంగా ఉంటుందని ఆర్బీఐ అంచనా వేసింది. అమెరికాలోని ఆరు రాష్ట్రాలు ఈ శీతాకాలంలో అత్యంత తీవ్రమైన వర్షపాతం, భారీ హిమపాతాన్ని ఎదుర్కోనున్నాయి. కాలిఫోర్నియాతో పాటు నెవాడా, ఉతా, కొలరాడో, న్యూ మెక్సికో, అరిజోనా రాష్ట్రాలపై ఈ ఎల్ నినో ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఈ రాష్ట్రాల్లోని పర్వత ప్రాంతాలు, ఎత్తైన ప్రదేశాల్లో సగటు కంటే చాలా ఎక్కువగా హిమపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. యూనివర్సిటీ ఆఫ్ చికాగోకు చెందిన క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్ పరిశోధకులు గత నెలలో వెలువరించిన వివరాల ప్రకారం... ఈ ఏడాది వచ్చిన ఈ 'సూపర్-ఎల్ నినో' కారణంగా జూన్ నుంచి ఫిబ్రవరి 2027 మధ్య కాలంలో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 4,51,000 మందికి పైగా మరణించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

## కామ్రేడ్ నవ్వుల పువ్వులే



**హైదరాబాద్ :** కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్' అని పిలిపించుకొంటున్న హీరో శ్రీవిష్ణు. నిజానికి ఇలాంటి గుర్తింపు దక్కడం నిజంగా ఓ అదృష్టం. శ్రీవిష్ణు అలాంటి సరదా కథల్ని ఎంచుకొంటుంటాడు. తాను చిన్న ఎక్స్‌ప్రెషన్ ఇచ్చినా, డైలాగ్ ని తనదైన శైలిలో మెలిక పెట్టినా.. ఓ చిరునవ్వు పెదాలపై పూస్తుంటుంది. 'సామజవరగమన', 'సింగిల్' సినిమాల్లో కామెడీతో మరింత చొచ్చుకుపోయాడు. తన సినిమాకు 'కామ్రేడ్ కల్యాణ్' అనే టైటిల్ పెట్టినా, అందులో ఉండేది కామెడీ కల్యాణే అని ఆడియన్స్ కూడా ఫిక్సయిపోతారు. తన మార్క్ అలాంటిది. టీజర్, ట్రైలర్ లోనూ దట్టమైన వినోదమే కనిపించేలా జాగ్రత్త పడ్డారు. మరి థియేటర్లోనూ నవ్వులు పండాయా, కామ్రేడ్ సృష్టించిన ఈ నవ్వుల విప్లవం.. ఎలాంటి ఫలితాన్ని ఇచ్చింది?మాడుగుల అనే ప్రాంతం అది. 1992.. నాటి కాలం. కల్యాణ్ (శ్రీవిష్ణు) ఆర్.నారాయణమూర్తి ఫ్యాన్. ఓ థియేటర్ ని లీజుకు తీసుకొని నారాయణమూర్తి సినిమాల్ని ఆడించుకొంటూ కాలం గడిపేస్తుంటాడు. అమ్మ (రాధిక) అంటే ప్రాణం. ఓసారి.. ప్రాణాపాయంలో ఉన్న తన అమ్మ ని.. కేరళ నుంచి వచ్చిన సితార (మహిమా నంబియార్) కాపాడుతుంది. ఆ క్షణం నుంచే సితార ప్రేమలో పడిపోతాడు కల్యాణ్. తన మనసులోని ప్రేమని సితారకు చెప్పాలనుకొంటున్న సమయంలో ఆమెకు సంబంధించిన ఓ నిజం బయటపడుతుంది. అదే సమయంలో.. సితారని ఓ ప్రమాదం నుంచి బయటపడేయాలంటే రూ.5 లక్షలు అవసరం అవుతాయి. అందుకోసం ఎవరూ చేయని ఓ సాహసం చేస్తాడు కల్యాణ్. అదేంటి? ఊర్లో.. కల్యాణ్‌గా ఉన్న హీరో.. అడవికి వెళ్లి కామ్రేడ్ కల్యాణ్ గా ఎలా మారాడు? అడవిలోకి వెళ్లాక కల్యాణ్ ని ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి? అనేది మిగిలిన కథ. శ్రీవిష్ణు సినిమా అంటేనే ఎంటర్టైన్‌మెంట్. ఈ జోనర్ సౌలభ్యం ఏమిటంటే? పెద్దగా కథ అవసరం లేదు. ప్రేక్షకులు లాజిక్కులు కూడా పట్టించుకోరు. ఊర్లో చాలా సాధారమైన జీవితాన్ని గడుపుతున్న కుర్రాడు.. సడన్ గా అన్నగా ఎలా మారాడు? అనుకోకుండా ఆ ఉచ్చులో ఎలా చిక్కుకోవాల్సి వచ్చింది అనేది ఇంట్రస్టింగ్ టాపిక్కే. దాని చుట్టూ కావల్సినంత వినోదం పండించొచ్చు. శ్రీవిష్ణు సినిమా అనేసరికి ప్రేక్షకులు కూడా లాజిక్కులు పట్టించుకోరు కాబట్టి.. పేపర్ మీద ఈ కాన్సెప్ట్ సేఫ్ గేమ్ అనిపించడంలో ఎలాంటి అనుమానం లేదు. ఫస్టాఫ్ కూడా చాలా జాలీగా, సరదాగా గడిచిపోతుంది. నక్సల్స్ పై కోపం పెంచుకొన్న పోలీస్ ఆఫీసర్ (షైన్ టామ్ చాకో) ఎపిసోడ్ నుంచి కథ ఆసక్తిగా మొదలవుతుంది. ఈ సినిమాకు నక్సల్ అనే పాయింట్ కీలకం కాబట్టి.. కథ మెల్లగా అడవిలోకి షిఫ్ట్ అవుతుంది కాబట్టి, తొలి సీన్ లోనే దర్శకుడు అందుకు కావాల్సిన పునాది వేసేశాడు. ఆ తరవాత.. ఓ అన్న పాటతో? శ్రీవిష్ణుని పరిచయం చేసి, మెల్లమెల్లగా తనక్యారెక్టర్ ని రివీల్ చేయడం, పేకాట ఆడే అమ్మ పాత్ర (రాధిక)ని కథలోకి ప్రవేశ పెట్టడం, ఆ తరవాత హీరోయిన్ ఎపిసోడ్.. ఇవన్నీ చక చక సాగిపోతాయి. హీరోయిన్ ఒరియా పిల్ల కావడం వల్ల కథకు ఒనగూరే అదనపు ప్రయోజనం ఏమీ లేదు. కేవలం కామెడీ కోసం రెండు మూడు ఎపిసోడ్లు రాసుకోవడానికి ఉపయోగపడింది. మరీ ముఖ్యంగా దుబాయ్ బాలు (సత్య)తో కామెడీ చేయించడానికి ఈ ట్రాక్ దోహదం చేసింది. దుబాయ్ నుంచి వచ్చినట్టు సత్య బిల్డప్పులు ఇవ్వడం, ఇంగ్లీష్ లో లవ్ లెటర్ రాయడం.. ఈ సీన్లు బాగా వర్కవుట్ అయ్యాయి. సత్య ఎప్పుడు కనిపించినా ఏదో ఓ జోక్ పేల్చి వెళ్తాడు. దాంతో తను కనిపించినప్పుడల్లా టైమ్ పాస్ అయిపోతుంది. ఉపేంద్ర లిమాయో ట్రాక్ కూడా కామెడీ కోసమే రాసుకొన్నాడు దర్శకుడు. కానీ ఎందుకో అది వర్కవుట్ అవ్వలేదు. ఆ ట్రాక్ కూడా పేలి ఉంటే బాగుండేది. ఫస్ట్ సీన్ లో ఉపేంద్ర కాస్త నవ్వించినా రాను రాను.. బోర్ కొట్టించాడు. కల్యాణ్ కామ్రేడ్ కల్యాణ్ అయ్యే ఎపిసోడ్ ఇంట్రస్టింగ్ గానే తీసుకొచ్చాడు (లాజిక్కులు పట్టించుకోకుంటే). ఫస్టాఫ్ అయ్యే సరికి 'కామ్రేడ్ కల్యాణ్'పై యావరేజ్ ఇంప్రెషన్ పడుతుంది. 'ఫర్లేదు.. టైమ్ పాస్ అయిపోయిందిలే' అనే ఫీలింగ్ వస్తుంది. అయితే సెకండాఫ్ లో కొన్ని సమస్యలు ఉన్నాయి. అడవిలో.. కామెడీ చేసే స్కోప్ లేకుండా పోయింది. చుట్టూ అన్నల్ని పెట్టుకొని కామెడీ చేయడం కష్టమే. సో.. అలాంటి చోట కథ, కథనాలు నత్త నడక నడుస్తాయి. మంత్రి ని కిడ్నాప్ చేసే ఎపిసోడ్ దగ్గర మళ్లీ కామెడీ పండించే ఛాన్స్ వచ్చింది. వెన్నెల కిషోర్ ని రంగంలోకి దింపి కొన్ని నవ్వులు పండించే ప్రయత్నం చేశారు. ఆ ఎపిసోడ్ ఓ మాదిరిగానే వర్కవుట్ అయ్యింది. అలాంటి కన్ఫ్యూజన్ కామెడీ బిట్లు చాలా చాలా చూసేశాం కాబట్టి, సీన్ మేకింగ్ లోనూ, రైటింగ్ లోనూ కొత్తగా ఏం అనిపించదు. సెకండాఫ్‌లోనూ సత్య ఉండేలా దర్శకుడు, రచయితలు జాగ్రత్త పడడం మంచి ఆలోచన. కానీ సత్య ఉన్నప్పటికీ కామెడీని సృష్టించలేకపోయారు. ఇలాంటి కథల్లో ఎప్పటికప్పుడు కొత్త పాత్రలు ఎంట్రీ ఇస్తూ ఉండాలి. ఆ పాత్రల్లోంచి వినోదం పండించం సులభం అవుతుంది. కామ్రేడ్ కల్యాణ్ లో ఉన్న పాత్రలనే వాడుకోవడంతో.. కామెడీ రాను రాను రొటీన్ అయిపోయింది. సెకండాఫ్ లో.. ఉపేంద్ర లిమాయో ట్రాక్ మరింత పేలవంగా సాగింది. క్లైమాక్స్ లో సందేశాలు దంచి కొట్టారు. ఇది శ్రీవిష్ణు సినిమా అని గుర్తెరిగి, క్లైమాక్స్‌ని సరదాగా ముగిస్తే బాగుండేది. శ్రీవిష్ణు ఆడుతూ పాడుతూ తన పాత్ర చేసేశాడు. తన టైమింగ్ తో విషయం లేని డైలాగ్ తో కూడా నవ్వించడం శ్రీవిష్ణు ప్రత్యేకత. అది అక్కడక్కడ ఈ సినిమాలోనూ కనిపించింది. శ్రీవిష్ణు కాకుండా మరో హీరో ఈ సినిమా చేసుంటే, కల్యాణ్ పాత్రని ఓన్ చేసుకోవడం కష్టమయ్యేది. శ్రీవిష్ణు వల్ల.. ఆ క్యారెక్టర్, అందులోంచి వచ్చిన ఫన్ వర్కవుట్ అయ్యింది. సత్య మరోసారి నవ్వించాడు. తను కూడా చిన్న చిన్న డైలాగులతోనే ఫన్ పుట్టించాడు. సెకండాఫ్ లో తన నుంచి ఇంకొంత కామెడీ రాబట్టుకొంటే బాగుండేది. ఉపేంద్ర లిమాయో మరీ రొటీన్ అయిపోతున్నాడు. తను ఈ జోన్ నుంచి వీలైనంత త్వరగా బయటపడాలి. షైన్ టామ్ చాకో క్యారెక్టర్ కూడా తేలిపోయినట్టు అనిపించింది. హీరోయిన్ పాత్రకు పెద్దగా ప్రాధాన్యం లేదు. రాధిక పాత్ర మొదట్లో ఉత్సాహంగా కనిపించింది. కానీ తర్వాతర్వాత.. ఆమె పాత్ర కూడా సైడ్ కి వెళ్లిపోయింది. ఒరియా పిల్ల పాట ఉత్సాహంగా ఉంది. ఆర్.నారాయణమూర్తి స్టైల్ లో ఒక ఎర్రపాట ఉంది. అది కూడా ఊపు తెచ్చే గీతమే. ఓ పాటని ఎడిటింగ్ లో తీసేయడం మంచి నిర్ణయం అనిపించుకొంది. శ్రీవిష్ణు సినిమాల్లో కాంటెంపరరీ డైలాగులు వినిపిస్తుంటాయి. అలాంటిదే 'పారడైజ్ కాకి' అనే డైలాగ్. దాన్ని నాని ఫ్యాన్స్ ఎలా తీసుకొంటారో చూడాలి. ఐడియా పరంగా సింపుల్ గా అనిపించినా, శ్రీవిష్ణు కి సూటయ్యే లైనే ఇది. దాన్ని ఫస్టాఫ్ లో శ్రీవిష్ణు స్టైల్ లో డీల్ చేసి నవ్వించారు. సెకండాఫ్ లో ఆ నవ్వులు కంటిన్యూ అయితే బాగుండేది. కానీ అలా జరగలేదు. కాస్త టైయమ్ పాస్ అయిపోతే చాల్లే అనుకొనే వాళ్లకు ఈ వారం 'కామ్రేడ్ కల్యాణ్' ఓ ఆప్షన్ కాగలదు. వరుసగా సెలవలు రావడం, పండంగ సీజన్, బాక్సాఫీసు దగ్గర మరో సినిమా లేకపోవడం.. కల్యాణ్ కు కలిసొచ్చే విషయాలు.

## భారతీయులకు ట్రంప్ మరో షాక్

అమెరికాలో పనిచేస్తున్న విదేశీ టెక్ నిపుణులకు, ముఖ్యంగా భారతీయ ఐటీ రంగానికి అమెరికా ప్రభుత్వం ఊహించని షాక్ ఇచ్చింది. విదేశీ ఉద్యోగులకు గ్రీన్ కార్డ్ మంజూరు ప్రక్రియలో కీలకమైన పర్మనెంట్ లేబర్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ నుంచి ప్రపంచ ప్రఖ్యాత ఐటీ అవుట్‌సోర్సింగ్ దిగ్గజాలను సస్పెండ్ చేస్తూ ట్రంప్ యంత్రాంగం సంచలన నిర్ణయం తీసుకుంది. అమెరికన్ల ఉద్యోగాలను కొల్లగొడుతున్నారన్న ఆరోపణలతో ఈ కఠిన చర్యలు చేపట్టింది. జాబితాలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ , ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్, కాగ్నిజెంట్, కాప్‌జెమినిలతో పాటు ప్రముఖ టెక్ సంస్థలు మైక్రోసాఫ్ట్, అడోబ్ కూడా ఉన్నాయని అమెరికా కార్మిక శాఖ స్పష్టం చేసింది. అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ నేతృత్వంలోని యాంటీ ఫ్రాడ్ టాస్క్‌ఫోర్స్ సమక్షంలో వైట్‌హౌస్ వేదికగా ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. ఇకపై ఈ కంపెనీల నుంచి ఎలాంటి కొత్త పెర్మ్ దరఖాస్తులను స్వీకరించబోమని, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల ప్రాసెసింగ్‌ను కూడా పూర్తిగా నిలిపివేస్తున్నామని వెల్లడించారు. పెర్మ్ ప్రక్రియ అంటే.. అమెరికాలో ఒక కంపెనీ విదేశీ ఉద్యోగికి గ్రీన్ కార్డ్ ఇః-2, ఇః-3 కేటగిరీలు స్పాన్సర్ చేయాలంటే, మొదటగా కార్మిక శాఖ నుంచి ఈ లేబర్ సర్టిఫికేషన్ పొందడం తప్పనిసరి చట్టబద్ధమైన మొదటి మెట్టు. సదరు ఉద్యోగం చేసేందుకు స్థానికంగా అర్హులైన అమెరికన్ పౌరులు ఎవరూ అందుబాటులో లేరని, విదేశీయుడిని తీసుకోవడం వల్ల అమెరికన్ వర్కర్ల వేతనాలపై ప్రతికూల ప్రభావం పడటం లేదని కంపెనీలు సాక్ష్యాధారాలతో కార్మిక శాఖకు నిరూపించాల్సి ఉంటుంది. కార్మిక శాఖ ఈ సర్టిఫికేట్‌ను ఆమోదించిన తర్వాతే కంపెనీలు యూఎస్‌సీఐఎస్ వద్ద ఐ-140 పిటిషన్ దాఖలు చేయగలవు. ఇప్పుడు ఈ ప్రధాన మార్గాన్నే నిలిపివేయడంతో, ఈ కంపెనీలు తమ విదేశీ ఉద్యోగుల తరపున కొత్తగా గ్రీన్ కార్డ్ ప్రక్రియను ప్రారంభించే అర్హతను తాత్కాలికంగా కోల్పోయినట్లయింది. అమెరికా అధికార యంత్రాంగం ఈ కఠిన చర్యకు దిగడానికి హెచ్-1బీ , పెర్మ్ నిబంధనల దుర్వినియోగమే ప్రధాన కారణమని స్పష్టం చేసింది. గత కొన్నేళ్లుగా ఈ దిగ్గజ ఔట్‌సోర్సింగ్ సంస్థలు దాదాపు 30 లక్షల మంది విదేశీ నిపుణుల కోసం దరఖాస్తులు చేశాయని, 2.3 లక్షలకు పైగా హెచ్-1బీ అప్రూవల్స్, లక్షకు పైగా పెర్మ్ సర్టిఫికేషన్లు పొందాయని యూఎస్ కార్మిక శాఖ పేర్కొంది. అమెరికన్ వర్కర్లకు సమాన అవకాశాలు కల్పించకుండా



స్థానిక ఉద్యోగాలను కొల్లగొట్టేలా లేబర్ మార్కెట్ నిబంధనలను ఉల్లంఘించారని, ఫెడరల్ దర్యాప్తులు ఎదుర్కొంటున్నందున ఈ సస్పెన్షన్ వేటు వేశామని వివరించింది. తాజా చర్యలు అమెరికన్ నిరుద్యోగుల హక్కులను కాపాడేందుకేనని ప్రభుత్వం సమర్థించుకుంది. ఈ నిర్ణయం అమెరికాలోని భారతీయ ఐటీ నిపుణులకు, గ్రీన్ కార్డ్ ఆశావహులకు తీరని ఎదురుదెబ్బగా పరిణమించనుంది. ఈ సంస్థల్లో పనిచేస్తూ ఇప్పటికే పెర్మ్ అనుమతుల కోసం నెలల తరబడి ఎదురుచూస్తున్న వేలాది మంది భారతీయ టెక్కీల భవిష్యత్తు ఒక్కసారిగా అనిశ్చితిలో పడింది. కొత్తగా దరఖాస్తులు ఆగిపోవడంతో పాటు, పెండింగ్ ఫైల్స్ కూడా నిలిచిపోవడం వల్ల గ్రీన్ కార్డ్ ప్రాసెసింగ్ మరింత తీవ్ర జాప్యానికి గురవుతుంది. ఇది భారత ఐటీ కంపెనీల వ్యాపార కార్యకలాపాలు, ఆన్-సైట్ డిప్లాయ్‌మెంట్ వ్యూహాలపై ప్రభావం చూపే అవకాశముంది. అమెరికా అధికారులు ఈ కంపెనీల అంతర్గత విధానాలపై సమగ్ర ఆడిట్ నిర్వహించి, సస్పెన్షన్‌ను ఎత్తివేసే వరకు ఈ సంస్థల్లోని ఉద్యోగులకు గ్రీన్ కార్డ్ మొదటి అడుగు పడటం అసాధ్యంగా మారనుంది.

# స్థానిక సమస్యల పరిష్కారానికి పరమేశ్వర్ రెడ్డి హామీ

**- డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాల సమస్యలపై వినతులు, నవరాత్రులు, బతుకమ్మ వేడుకలకు ఆహ్వానాలు**

**ఉప్పల్, అక్టోబర్ 9 ( మన మీ వార్త):**

ఉప్పల్, హబ్సిగూడ డివిజన్ల పరిధిలోని కాలనీలు, అపార్ట్‌మెంట్లలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. వివిధ కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం ఆయనను కలిసి తమ సమస్యలను వివరించి వినతిపత్రాలు అందజేశారు.

వెంకటేశ్వర కాలనీలో డ్రైనేజీ సమస్య

ఉప్పల్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పరమేశ్వర్ రెడ్డిని కోరారు. దీనిపై ఆయన వెంటనే స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.





హబ్సిగూడ డివిజన్ పరిధిలోని ఎన్ఎస్ఎల్ అరీనా అపార్ట్‌మెంట్స్‌లో డ్రైనేజీ, సీసీ రోడ్డు, వీధి దీపాలకు సంబంధించిన సమస్యలను అపార్ట్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన పరమేశ్వర్ రెడ్డి, వీలైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

**- శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం**

హబ్సిగూడ డివిజన్ పరిధిలోని వెలుగుగుట్టలో ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలని ఆలయ ప్రతినిధులు పరమేశ్వర్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.

**- బతుకమ్మ వేడుకలకు ఆహ్వానం**

హబ్సిగూడ డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ ఉమెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బతుకమ్మ పండుగ వేడుకలకు హాజరు కావాలని అసోసియేషన్ ప్రతినిధులు పరమేశ్వర్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేశారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

# అంగన్వాడీ , ఆశా వర్కర్ల సేవలు అభినందనీయం

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల కీర్తి రెడ్డి.**

**చిట్యాల అక్టోబర్ 9 మీ వార్త:**

సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా టేకుమట్ల బీజేపీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు ఆధ్వర్యంలో మండలంలోని దుబ్యాల, మదలవారిపల్లె గ్రామాల్లో నిర్వహించిన అంగన్వాడీ కేంద్రాల సందర్శన కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్ల సేవలను అభినందిస్తూ వారిని శాలువాలతో సత్కరించారు.

ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోషణ్ అభియాన్ పథకం మంచి ఫలితాలను ఇస్తోందన్నారు.

అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల ఆరోగ్యం,



పౌష్టికాహారం, ప్రాథమిక విద్యకు పునాదులుగా నిలుస్తున్నాయని అన్నారు. పిల్లలకు తొలి గురువులు అంగన్వాడీ టీచర్లేనని, ఆరోగ్యవంతమైన బాలలే వికసిత భారతదేశానికి బలమైన పునాదులని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యం, పోషణ విషయంలో అంగన్వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలు ఎంతో కీలకమన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని కీర్తి రెడ్డి అన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్య సేవలపై అవగాహన కల్పించడంతో పాటు, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో ఆశా వర్కర్లు క్షేత్రస్థాయిలో అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా నిస్వార్థంగా పనిచేస్తున్న ఆశా వర్కర్ల సేవలను గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు చేస్తున్న సేవలు ఎంతో విలువైనవని, వారి కృషి వల్ల ప్రభుత్వ సంక్షేమ, ఆరోగ్య కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని కీర్తి రెడ్డి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో , ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ , మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య , యువమోర్చా జిల్లా నాయకుడు పంజాల కుమార్ గౌడ్ , జిల్లా నాయకుడు కుర సురేందర్ రెడ్డి , మండల నాయకులు గుండెబోయిన తిరుపతి , చిట్యాల విజయ్ కుమార్ , బూత్ అధ్యక్షుడు పల్లె శ్రీకాంత్ , వీరారెడ్డి శ్రీకాంత్ , మై భారత్ జిల్లా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దిశ కమిటీ సమావేశంలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై చైర్మన్ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో సమీక్ష








**- పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

**ఉప్పల్, అక్టోబర్ 9 ( మన మీ వార్త):**

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ మనూ చౌదరి అధ్యక్షతన నిర్వహించిన దిశ కమిటీ సమీక్ష సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. దిశ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డితో కలిసి ఆయన సమావేశానికి హాజరయ్యారు.

ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల పురోగతి, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, సంబంధిత శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే అంశంపై చర్చించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సమావేశంలో సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరంపై చర్చించారు.

# బీసీ ఉద్యమ నేత గుజ్జ సత్యంకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి

**- విద్యా, వైద్య రంగాల్లో 20 ఏళ్లుగా సామాజిక సేవ.. బీసీల హక్కుల కోసం నిరంతర పోరాటం**

**- డిమాండ్ చేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి గుర్రం రాఘవేందర్**

**హైదరాబాద్, అక్టోబర్ 9 ( మన మీ వార్త):**

బీసీల హక్కుల సాధన కోసం సుదీర్ఘకాలంగా ఉద్యమిస్తూ, విద్యా--వైద్య రంగాల్లో విశేష సేవలందిస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, బీసీ జేఏసీ రాష్ట్ర సమన్వయకర్త గుజ్జ సత్యం (గుజ్జ సత్యనారాయణ)కు తెలంగాణ శాసనమండలిలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి గుర్రం రాఘవేందర్ డిమాండ్ చేశారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీ ఉద్యమ నేత ఆర్. కృష్ణయ్య అడుగుజాడల్లో నడుస్తూ గుజ్జ సత్యం ఎన్నో సంవత్సరాలుగా బీసీల హక్కుల కోసం పోరాడుతున్నారని రాఘవేందర్ పేర్కొన్నారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాతినిధ్యం, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, కులగణన, విద్యా--ఉద్యోగ అవకాశాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, స్కాలర్‌షిప్‌లు, బీసీ కార్పొరేషన్ల బలోపేతం వంటి అంశాలపై ఆయన నిరంతరం ఉద్యమిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిర్వహించే బీసీ ఉద్యమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం అందించేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు.బీసీలకు సంక్షేమ పథకాలతో పాటు రాజకీయ సాధికారత, నిర్ణయాత్మక వ్యవస్థల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని రాఘవేందర్ అన్నారు. బీసీల సమస్యలను చట్టసభల్లో బలంగా వినిపించేందుకు ఉద్యమ నేపథ్యం ఉన్న నాయకులకు అవకాశం కల్పించడం అవసరమని అభిప్రాయపడ్డారు.గుజ్జ సత్యం బీసీ ఉద్యమానికే పరిమితం కాకుండా గత 20 సంవత్సరాలుగా విద్యారంగంలోనూ సేవలందిస్తున్నారని రాఘవేందర్ పేర్కొన్నారు. వేలాది మంది విద్యార్థులకు విద్యను అందించేందుకు, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా ఆయన కృషి చేస్తున్నారని తెలిపారు. సత్యం హోమియోపతి ద్వారా సామాన్యులకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తూ సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్నారని చెప్పారు.అలాగే, పద్మశాలి సమాజానికి చెందిన వ్యక్తిగా చేనేత కార్మికుల సమస్యలపై గుజ్జ సత్యంకు ప్రత్యేక అవగాహన ఉందని రాఘవేందర్ అన్నారు. చేనేత కార్మికులకు ఉపాధి భద్రత, వృత్తి పరిరక్షణ, ఆర్థిక సహాయం, చేనేత ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయాలు కల్పించడం వంటి అంశాలకు ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.బీసీ





ఉద్యమం, విద్య, వైద్యం, చేనేత వర్గాల సంక్షేమం వంటి రంగాల్లో గుజ్జ సత్యం అందిస్తున్న సేవలను గుర్తించి, ఆయనకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలని రాఘవేందర్ విజ్ఞప్తి చేశారు. గుజ్జ సత్యం వంటి ఉద్యమ నాయకుడికి శాసనమండలిలో అవకాశం కల్పిస్తే బీసీలు, పేద విద్యార్థులు, చేనేత కార్మికులు, సామాన్య ప్రజల సమస్యలను చట్టసభ వేదికగా మరింత బలంగా వినిపించేందుకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.బీసీ హక్కుల సాధనకు, సామాజిక న్యాయానికి అంకితమైన నాయకులకు తగిన గుర్తింపు ఇవ్వాలని, గుజ్జ సత్యం పేరును గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవికి సిఫారసు చేయాలని గుర్రం రాఘవేందర్ ప్రభుత్వాన్ని కోరారు.

# దుర్గాదేవి అమ్మవారి ఆలయానికి రంగులు వేయించిన నల్ల వినయ్ రెడ్డి

**లక్ష్మన్ చందా, అక్టోబర్ 9(మన మీ వార్త):**



మండలంలోని కనకాపూర్ గ్రామ ప్రజల కోరిక మేరకు మా దుర్గాదేవి అమ్మవారి ఆలయానికి రంగులు వేయించేందుకు ?1,05,000/- ఆర్థిక సహాయం అందించిన వడ్యాల్ గ్రామ నివాసి నల్ల వినయ్ రెడ్డి కి కనకాపూర్ గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు మరియు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.



మీరు చేసే ఈ పవిత్ర కార్యానికి మీరు అందించిన సహకారం ఎంతో గొప్పది. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు మా గ్రామంపై మీకున్న గౌరవానికి, దైవభక్తికి, సమాజం పట్ల మీకున్న బాధ్యతకు నిదర్శనం. మీరు చేసిన ఈ గొప్ప సహాయాన్ని మా కనకాపూర్ గ్రామ ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరు. మీలాంటి మంచి మనసున్న వ్యక్తుల సహకారం సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకం.

అమ్మవారి దివ్య ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉండాలని, మీరు భవిష్యత్తులో వేసే ప్రతి అడుగు విజయవంతం కావాలని, మీరు చేపట్టే ప్రతి మంచి కార్యం ప్రజల మన్ననలు పొందాలని, మీ జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

మీ సహకారానికి మా కృతజ్ఞతలు... మీ మంచి మనసుకు మా హృదయపూర్వక అభినందనలు

గ్రామ ప్రజలు మరియు శ్రీ దుర్గాదేవి అమ్మవారి కమిటీ భక్తులు పాల్గొనడం జరిగింది.

# అమ్మవారి ఆగమన కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆకారపు అరుణ్ పటేల్





**వెంకట్ రెడ్డి నగర్, అక్టోబర్ 9 ( మన మీ వార్త):**

వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో నిర్వహించిన అమ్మవారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ఆగమన కార్యక్రమాల్లో ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, యువ నాయకుడు ఆకారపు అరుణ్ పటేల్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వెంకట్ రెడ్డి నగర్, మధుర నగర్, శ్రీనివాసపురం, వాసవి నగర్ కాలనీల్లో నిర్వహించిన అమ్మవారి ఆగమన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో ఆకారపు అరుణ్ పటేల్‌తో పాటు స్థానిక నాయకులు, మిత్రులు హరీష్, బాపిరెడ్డి, అంబటి ప్రభాకర్, భాష, మెట్టు నాగేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆయా కాలనీలకు చెందిన పెద్ద సంఖ్యలో కాలనీవాసులు, భక్తులు హాజరై అమ్మవారి ఆగమన వేడుకల్లో పాల్గొన్నారు.

# సమాచార ప్రసార శాఖ అడిషనల్ డైరెక్టర్ డీఎస్ జగన్, జాయింట్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటరమణ లను ఘనంగా సన్మానించిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు.




**మన మీ వార్త అక్టోబర్ 09 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :**

ఐ అండ్ పీఆర్ అడిషనల్ డైరెక్టర్ గా భాధ్యతలు చేపట్టి మొదటి సారిగా వరంగల్ విచ్చేసిన డీఎస్ జగన్ ను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్ లు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఐ అండ్ పీఆర్ జాయింట్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటరమణ, పూర్వ డీపీఆర్వో మనోహరాచారి, వరంగల్ జిల్లా డీపీఆర్వో ప్రేమలత, ఖమ్మం డీపీఆర్వో గౌస్ పాషా, రిటైర్డ్ ఉద్యోగి విధుమౌళి లను ప్రెస్ క్లబ్ వచ్చిన సందర్భంగా శాలువా కప్పి మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు.

వారు ఉమ్మడి వరంగల్ జిల్లాలోచేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ సుధాకర్, ఈసీ మెంబర్లు నయీంపాషా, అంజి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సంస్కృతిలో భాగం బతుకమ్మ

- జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి శ్రీదేవి
- ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**చిట్యాల అక్టోబర్ 09 మీవార్త :**




తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు ప్రకృతిలో మానవ సంబంధానికి పూల పండుగగా పేరుగాంచిన బతుకమ్మ వేడుకలను చిట్యాల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యుగంధర్ మరియు ప్రిన్సిపాల్ శ్రీదేవి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కళాశాల ప్రాంగణంలో విద్యార్థినులు, అధ్యాపకులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ మహిళల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, పూల వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను ఈ సందర్భంగా వివరించారు.

ఈ వేడుకల ద్వారా విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, మన పండుగల గొప్పతనాన్ని భావితరాలకు అవసరం ఉందన్నారు సంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు అందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయని ప్రిన్సిపల్ శ్రీదేవి పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని బతుకమ్మ సంబరాలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

## వి.ఎస్.ఆర్. డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి అక్టోబర్ 09 :**





హుజూరాబాద్ మండలం సింగపురంలోని వి.ఎస్.ఆర్. డిగ్రీ కళాశాలలో ఈరోజు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని విద్యార్థినులు వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం పూల సౌరభంతో, పండుగ వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించి పండుగ విశిష్టతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తాళ్లపల్లి అజయ్ కుమార్, కల్చరల్ ఆర్గనైజర్ ఎన్. రమాదేవి, అధ్యాపకులు కోమల, రచన, తిరుపతి, సదయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలను విజయవంతం చేశారు.

## శ్రీ వెంకటేశ్వర హోటల్‌లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు!

- హోటల్ యజమానికి పరిశుభ్రతపై పలు సూచనలు
- వనపర్తి పట్టణంలో హోటల్‌ను తనిఖీ చేసిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్

**ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో అక్టోబర్ 9 మీ వార్త :**






**వనపర్తి జిల్లా న్యూస్ :** పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర హోటల్‌ను ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ తనిఖీ చేశారు. హోటల్‌లో ఆహార పదార్థాల తయారీ, పరిసరాల పరిశుభ్రతపై పరిశీలన నిర్వహించి, హోటల్ యజమానికి పలు సూచనలు చేశారు. హోటల్ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాల తయారీ, నిల్వ విషయంలో పరిశుభ్రత పాటించాలని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ సూచించారు. వినియోగదారులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని, ఆహార భద్రతకు సంబంధించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని హోటల్ నిర్వాహకులు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆహార పదార్థాల విషయంలో నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. ఆహార భద్రత ప్రమాణాల అమలులో హోటల్ యజమానులు బాధ్యతగా వ్యవహరించాలని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ పేర్కొన్నారు...

# వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వ భూమి కేటాయించాలి
# చిలుకా నగర్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు

- శాశ్వత భవనం, గ్రంథాలయం, నడకదారి, ఆరోగ్య కేంద్రం, వృద్ధాశ్రమం నిర్మాణానికి వినతి

**చిలుకానగర్, అక్టోబర్ 9 ( మన మీ వార్త):**



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ చిలుకానగర్ విభాగం ఆధ్వర్యంలో వృద్ధుల సంక్షేమానికి అవసరమైన సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరుతూ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్, జిల్లా కలెక్టర్ మను చౌదరికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి, వృద్ధుల జ్ఞాపికలను అందజేశారు.

సంఘానికి శాశ్వత భవనం నిర్మించడంతో పాటు గ్రంథాలయం, నడకదారి, ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని, సుమారు 200 మంది వృద్ధులకు వసతి కల్పించేలా అనాథ వృద్ధాశ్రమాన్ని నిర్మించేందుకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని కేటాయించాలని సంఘం ప్రతినిధులు కోరారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం సందర్భంగా పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్, ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరిని సంఘం ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు బొమ్మగాని దాసు గౌడ్ మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమానికి భూమి కేటాయింపు ఎంతగానో అవసరమని వివరించారు. రాబోయే రోజుల్లో వృద్ధులకు మెరుగైన వసతి, ఆరోగ్య పరిరక్షణ, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ప్రతిపాదిత కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. గతంలో తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ద్వారా మూతపడిన పరిశ్రమల భూములను ప్రజోపయోగ కార్యక్రమాలకు వినియోగించిన ఉదాహరణలను ప్రస్తావిస్తూ, ఇదే తరహాలో వృద్ధుల సంక్షేమానికి భూమిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సంఘం ప్రతినిధుల విజ్ఞప్తిని శ్రద్ధగా ఆలకించిన ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో చర్చించి తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించి, పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్‌తో పాటు ఇతర ప్రముఖులను ఒకేసారి కలిసే అవకాశం కల్పించిన బాలచందర్‌కు సంఘం ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కార్యక్రమాల నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన సంఘం కోశాధికారి షామీర్‌పేట చంద్రయ్య, ఉపాధ్యక్షులు మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, దేవులపల్లి పురుషోత్తం, ప్రముఖ సలహాదారులు పెండం నాగార్జున, శ్రీరామ్ చర్ల బలరాం, కార్యవర్గ సభ్యులు పన్నాల రామ్ రెడ్డి, బుసిరెడ్డి నారాయణ రెడ్డి, సుధాకర్ రెడ్డిలకు సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రూ.70 లక్షల వ్యయంతో బాక్స్ డ్రైన్ పనుల నిర్మాణం.. వర్షపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

**చిలుకానగర్, అక్టోబర్ 9 ( మన మీ వార్త):**





బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీ నుంచి రాఘవేంద్ర నగర్ కాలనీ వైపు సుమారు రూ.70 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనులను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఎంఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కాంట్రాక్టర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ఎంఎంసీ ఏఈ రాజ్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్‌తో కలిసి పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. బాక్స్ డ్రైన్ నిర్మాణ సమయంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేస్తూ కాంట్రాక్టర్ పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు సైతం తరచూ పనులను పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారని, వారిని అభినందించారు. బాక్స్ డ్రైన్ నిర్మాణం పూర్తయితే పిస్తా హౌస్ నుంచి శ్రీనగర్ కాలనీ ఇరిగేషన్ నాలా వరకు వర్షపు నీరు సులభంగా వెళ్లేందుకు మార్గం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. భారీ వర్షాలు కురిసినప్పటికీ రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఈ డ్రైన్ ద్వారా ఇరిగేషన్ నాలాలోకి నీరు చేరేలా ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు.

దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని, రాబోయే సుమారు 50 సంవత్సరాల వరకు మళ్లీ బాక్స్ డ్రైన్ అవసరం లేకుండా పటిష్ఠమైన నిర్మాణాన్ని చేపడుతున్నట్లు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ వివరించారు. ఈ పనులు పూర్తయితే స్థానిక కాలనీల ప్రజలకు వర్షాకాలంలో ఎదురయ్యే నీటి నిల్వ సమస్యలకు ఉపశమనం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎంసీ అధికారులు, కాంట్రాక్టర్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏదుల్ల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, బాలకృష్ణ గౌడ్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగుల పట్ల వివక్ష చూపరాదు!

- వారికి ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయి: సీనియర్ సివిల్ జడ్జి దీప కాసరగడ్డ
- ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వనపర్తిలో న్యాయ విజ్ఞాన సదస్సు

**ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో అక్టోబర్ 9 మీ వార్త :**






**వనపర్తి జిల్లా న్యూస్ :** మానసిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వ్యక్తుల పట్ల ఎలాంటి వివక్ష చూపరాదని, వారికి సమాన గౌరవం, హక్కులు కల్పించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి దీప కాసరగడ్డ అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం వనపర్తి జిల్లాలోని మండల వికలాంగుల పునరావాస కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మానసిక అనారోగ్యం, మేధో వైకల్యాలు ఉన్న వ్యక్తుల హక్కుల పరిరక్షణకు చట్టపరమైన సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నల్సా--మానసిక అనారోగ్యం మరియు మేధో వైకల్యాలు ఉన్న వ్యక్తులకు చట్టపరమైన సేవల పథకం-- 2024 ప్రకారం అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం పొందే అవకాశం ఉందని వివరించారు. మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు తమ హక్కుల విషయంలో అవగాహన కలిగి ఉండాలని, అవసరమైనప్పుడు న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మనో వైద్యురాలు పుష్పలత మాట్లాడుతూ మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి కౌన్సెలింగ్, అవసరమైన మార్గదర్శకత్వం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మానసిక ఆరోగ్య సంబంధిత సలహాలు, సహాయం కోసం టెలి-మానస్ టోల్‌ఫ్రీ నంబర్ 14416 ను సంప్రదించాలని సూచించారు. ఈ సదస్సులో వికలాంగుల పునరావాస కేంద్ర జిల్లా ప్రాజెక్ట్ అధికారి ఆనంద్, ప్రిసైడింగ్ ఆఫీసర్, సీసీ, మానసిక వైకల్యాలు ఉన్న వ్యక్తులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు, బాధితులకు చట్టపరమైన సహాయం అందుబాటులో ఉందనే విషయాన్ని ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు...

## మాన్యవర్ కాన్షీరామ్ గారి జయంతి వేడుకలు

**లక్ష్మణ్ చందా అక్టోబర్ 9 (మన మీ వార్త ) :**



రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం మాన్యవార్ కాన్సిరాం గారి జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామగిరి రవీందర్ జిల్లా అధ్యక్షుడు యాటకారి సాయన్న ఉపాధ్యక్షులు అడ్వకేట్ గొడుగు గంగాధర్ జిల్లా అధికార ప్రతినిధి ముద్రబోయిన వినేష్ లీగల్ అడ్వైజర్స్ బోడిగం శ్రీకాంత్ సుంకరి రాజు చారి జిల్లా కార్యదర్శి కల్లూరు సుధాకర్ సగం మోహన్దాస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ అశోక్ ముదిరాజ్ బొజ్జ లక్ష్మణ్ సిహెచ్ రాకేష్ ముదిరాజ్ దిలావర్పూర్ మండల అధ్యక్షులు మోర స్వామి ప్రధాన కార్యదర్శి సబ్బని మురళి సారంగాపూర్ మండల కార్యదర్శి ముద్దం దినేష్ తదితరులు పాల్గొన్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## పట్టుభద్రుల ఓటు నమోదు కార్యక్రమం

**– చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు**

**పరకాల ప్రతినిధి మన మీ వార్త :**



పరకాల మున్సిపల్ 10 వ వార్డులో పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది..ఈ కార్యక్రమంలో వార్డు కాంటెస్టెడ్ అభ్యర్థి పిట్ట స్వప్న దేవేందర్,9-10-11 వార్డుల ఇంచార్జిచందుపట్లసాయతిరుపతి రెడ్డి,క్లస్టర్ ఇంచార్జి బండి రమేష్ గౌడ్ మరియు వార్డు ఇంచార్జిలు రాసమళ్ళ సతీష్,చెరుకు సుధాకర్,చెరుకు నాగరాజు,బుస్స భద్రయ్య,గూడెల్లి రజిత తదితరులు పాల్గొన్నారు.

## 18వ డివిజన్ లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..

**– లబ్ధిదారులకు కార్డులు అందజేసిన స్థానిక**

**– కౌన్సిలర్ రేగూరి కరుణ విజయపాల్ రెడ్డి**

**పరకాల ప్రతినిధి మన మీ వార్త :**



పరకాల మున్సిపాలిటీ 18వ డివిజన్ లో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక 18వ డివిజన్ కౌన్సిలర్ రేగూరి కరుణ విజయపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక డీలర్ ఏకు భవానీ మరియు నాయకులు ఏకు రఘుపతి, శనిగరం శ్రీనివాస్ లతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## KGKS 69 వ వార్షికోత్సవ
## ఉత్సవాలను జయప్రదం చేయండి



**పరకాల ప్రతినిధి మన మీ వార్త :**

హనంకొండ జిల్లాపరకాల తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం 69 వ వార్షికోత్సవ ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, బండి రంజిత్ కుమార్ గౌడ్ లు కోరారు గురువారం పరకాలలో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించి 69వ వార్షికోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు

ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ రంజిత్ గౌడ్. మాట్లాడుతూ తెలంగాణ కల్లగీతా కార్మిక సంఘం పోరాట ఫలితంగా ట్యాంకు బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ప్రభుత్వం ప్రతిష్టించిందనిని పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియా 20 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు ప్రభుత్వం వెంటనే స్పందించి గీత వృత్తిని ఆధునికరించాలని గీతా కార్మిక సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లిబుర్ర సుధాకర్ గౌడ్ వల్లాల గంగాధర్ గౌడ్ కోతి సాంబరాజు గౌడ్ మోటపోతులరాజు గౌడ్ కారంగుల రవి గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు మార్క రఘుపతి గౌడ్ పోశాల అశోక్ గౌడ్ గట్టు శ్రీధర్ గౌడ్ బనగాని రమేష్ గౌడ్ తడక కుమార్ స్వామి గౌడ్ జనగాని లక్ష్మీనారాయణ గౌడ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాచర్ల కుమారస్వామి గౌడ్ బుర్ర సమ్మయ్య గౌడ్ గునిగంటి బుచ్చి రాములు గౌడ్ పూదరి రవి గౌడ్ గీతా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో ఇద్దరికీ ఉద్యోగ అవకాశాలు



ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగ నియమక పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్



**చిట్యాల, అక్టోబర్ 9 (మీ వార్త) :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో చిట్యాల మండలానికి చెందిన బుర్ర ఆకాంక్ష కొడారి తేజస్విని ఇద్దరు అభ్యర్థులకు హైదరాబాద్ లోని ప్రముఖ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు లభించాయి.

ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు (ఆర్డర్ కాపీలు) అందజేశారు.

చిట్యాల మండలానికి చెందిన ఇద్దరికి ఉద్యోగ అవకాశాలు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి!

**– ప్రతి ఎఫ్ఐఆర్‌కు ఈ-సాక్ష్య నమోదు...దర్యాప్తులో వేగం పెంచాలి**

**– డయల్-112 ఫిర్యాదులపై తక్షణ స్పందన.. సమన్లు, వారెంట్ల అమలును వేగవంతం చేయాలి**

**– నేర సమీక్ష సమావేశంలో వనపర్తి ఎస్పీ డి. సునిత రెడ్డి, ఐపీఎస్ ఆదేశాలు**

**ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో అక్టోబర్ 9 మీ వార్త :**





**వనపర్తి జిల్లా న్యూస్ :** జిల్లాలో నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవడంతో పాటు, పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని వనపర్తి జిల్లా ఎస్పీ డి. సునిత రెడ్డి, ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, బాధితులకు సకాలంలో న్యాయం అందేలా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో జిల్లాలో నేరాల పరిస్థితి, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, చార్జ్‌షీట్ల దాఖలు, పోలీసు సేవల పనితీరుపై ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ప్రతి ఎఫ్ఐఆర్‌పై ప్రత్యేక శ్రద్ధ,ప్రతి ఎఫ్ఐఆర్‌కు సంబంధించి ఈ-సాక్ష్య (ఈ - సాక్షయ ) విధానాన్ని నిబంధనల ప్రకారం అమలు చేస్తూ, కేసులకు సంబంధించిన ఆధారాలను పద్ధతిగా సేకరించాలని ఎస్పీ సూచించారు. బీఎన్ఎస్ నిబంధనల ప్రకారం 60, 90 రోజుల గడువులకు వర్తించే కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, దర్యాప్తును నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు.జీరో ఎఫ్ఐఆర్‌లపై నిర్లక్ష్యం వద్దు,ఆన్‌లైన్‌లో నమోదయ్యే ఎఫ్ఐఆర్‌లు, జీరో ఎఫ్ఐఆర్‌ల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్పీ స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణను సమర్థవంతంగా వినియోగించుకుంటూ నేరాల గుర్తింపు, దర్యాప్తును మరింత మెరుగుపరచాలని సూచించారు.టెక్నాలజీ వినియోగంతో వేగవంతమైన దర్యాప్తు,టీజీ కాప్ (టీజీసిఓపి ), హెచ్ఆర్ఎంఎస్ (హెచ్ఆర్ఎమ్ఎస్ ), సీఈఐఆర్ (సెయిర్ ) పోర్టళ్లను సమర్థవంతంగా వినియోగిస్తూ సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు నవీకరించాలని ఎస్పీ ఆదేశించారు. నేరాల దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. నాట్‌గ్రిడ్ (నాటగ్రిడ్ ) వ్యవస్థను నిబంధనల ప్రకారం వినియోగించుకుంటూ సంబంధిత ఏజెన్సీలతో సమన్వయం పెంపొందించుకోవాలని సూచించారు.డయల్-112 ఫిర్యాదులపై తక్షణ స్పందన, డయల్-112 ద్వారా అందే అత్యవసర ఫిర్యాదులపై పోలీసులు వెంటనే స్పందించి బాధితులకు సకాలంలో సహాయం అందించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం జరగకుండా చూడాలని సూచించారు. చార్జ్‌షీట్ల దాఖలు పెంచాలి.ఈ-పెట్టీ కేసులు, ఐటీ యాక్ట్‌కు సంబంధించిన కేసులు, దర్యాప్తులో ఉన్న (యూఐ ) కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ తెలిపారు. చార్జ్‌షీట్ల దాఖలు శాతాన్ని పెంచడంతో పాటు, కోర్టులకు సంబంధించిన సమన్లు, వారెంట్ల అమలును వేగవంతం చేయాలని ఆదేశించారు.

ప్రజలకు న్యాయం అందించడమే లక్ష్యం,ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా, పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు న్యాయం అందించడమే లక్ష్యంగా పనిచేయాలని ఎస్పీ డి. సునిత రెడ్డి సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు సమష్టిగా కృషి చేయాలని తెలిపారు.ఈ నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి, డీఎస్పీ గిరిబాబు, డీసీఆర్బీ డీఎస్పీ బాలాజీతో పాటు జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు...

# తెలంగాణ జిల్లాల ఏర్పాటుకు పదేళ్లు!

**– వనపర్తిలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో స్వీట్ల పంపిణీ**

**– విద్యాసంస్థల్లో విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ.. కేసీఆర్, నిరంజన్‌రెడ్డికి కృతజ్ఞతలు**

**ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో అక్టోబర్ 9 మీ వార్త :**





**వనపర్తి జిల్లా న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల ఏర్పాటు జరిగి పదేళ్లు పూర్తయిన సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్వీ నాయకులు స్వీట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పీజీ కళాశాల, జేఎన్‌టీయూ, నర్సింగ్ కళాశాల, మెడికల్ కళాశాల తదితర విద్యాసంస్థల్లో విద్యార్థినీ, విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాల ఏర్పాటు వల్ల పరిపాలన ప్రజలకు చేరువైందని, స్థానికంగా పరిపాలనా సౌలభ్యం పెరిగిందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.అనంతరం బీఆర్ఎస్వీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో జిల్లాల ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశాలు, దాని ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. జిల్లాల ఏర్పాటు జరిగి పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులతో కలిసి ఈ వేడుకను నిర్వహించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు...

# అంగన్వాడిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**పరకాల ప్రతినిధి మన మీ వార్త :**

హనంకొండ జిల్లా నర్సక్క పల్లె అంబేద్కర్ కాలనీనడికూడ మండలం: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని హనుమకొండ జిల్లా నడికూడ మండలంలోని నర్సక్కపల్లె అంబేద్కర్ కాలనీ అంగన్వాడీలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు ఆశా వర్కర్ అంగన్వాడి ఆయమ్మ వనజ తదితరులు,, పిల్లలు మహిళలు తల్లిదండ్రులు, ఉత్సాహంగా పాల్గొన్నారు.

**పూల పండుగతో అంగన్వాడిలో సందడి**

ఈ సందర్భంగా అంగన్వాడి పిల్లలు తల్లులు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయబద్ధంగా వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలు, ఉపాధ్యాయులు, అంగన్వాడి పిల్లలు మహిళలు కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి పండుగలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**అంగన్వాడి టీచర్ మాట్లాడుతూ...**

బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐకమత్యానికి, ప్రకృతి ప్రేమకు ప్రతీక అని తెలిపారు. పూలను పూజించడం ద్వారా ప్రకృతిని గౌరవించడం, పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలుసుకోవడం ఈ పండుగలోని ముఖ్యమైన అంశాలని పేర్కొన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.

**అంగన్వాడీ టీచర్ కోడెపాక సుప్రియ మాట్లాడుతూ...**

బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చిందని తెలిపారు. ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చడం, మహిళలందరూ ఒకచోట చేరి ఆటపాటలతో పండుగను జరుపుకోవడం మన సంప్రదాయాల గొప్పతనాన్ని చాటుతుందని అన్నారు. విద్యార్థులు మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ వాటిని భావితరాలకు అందించాలని సూచించారు...

అంగన్వాడిలో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమఅన్నారు. అంగన్వాడీ టీచర్, తల్లిదండ్రులు కలిసి విద్యార్థులకు మన పండుగల విశిష్టతను తెలియజేయడం ద్వారా వారిలో పెరుగుతుందని పేర్కొన్నారు. అంగన్వాడిలో అభివృద్ధికి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తల్లిదండ్రులు ఎల్లప్పుడూ సహకరించాలని కోరారు.

**గర్భిణీలు, తల్లిదండ్రుల భాగస్వామ్యం**

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కోడెపాక సుప్రియ చురుకుగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. విద్యార్థుల తల్లులు స్వయంగా బతుకమ్మలను పేర్చి, తమ పిల్లలతో కలిసి పాటలు పాడుతూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ వేడుకలు విద్యార్థుల్లో సాంస్కృతిక చైతన్యాన్ని, ప్రకృతి పట్ల ప్రేమను, సామాజిక ఐకమత్యాన్ని పెంపొందించాయి.



అంగన్వాడిపాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు పండుగ వాతావరణాన్ని నింపగా, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలనే సందేశాన్ని అందరికీ చాటిచెప్పాయి.

# దేవాపూర్ ఆశ్రమ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**కాసిపేట, అక్టోబరు 9 (మన మీ వార్త మండల ప్రతినిధి) :**





మండలంలోని దేవాపూర్ ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో గురువారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. దసరా సెలవులకు ముందు చివరి పనిదినం కావడంతో ఉపాధ్యాయినులు, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు కలిసి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు.

విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, పాటలు పాడుతూ సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను చాటిచెప్పారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రొడ్డ గోపాల్ మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతోపాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థినుల్లో ఐక్యతాభావం, సాంస్కృతిక విలువలు, సామాజిక స్పృహను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు బి. పద్మ, ఎస్. గంగాభవాని, జి. హరిత, డి. సత్యప్రియ, ఎం. లక్ష్మి, జె. పద్మ, కె. మమత, ఎ. ఉజ్వల, ఉపాధ్యాయులు బి. శ్రీనివాస్, జి. శంకర్, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లాలాగూడ రైల్వే డిగ్రీ కళాశాలలో వైభవంగా బతుకమ్మ సంబరాలు










**- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక: ప్రిన్సిపాల్ డాక్టర్ సుశీల్ తుకారాం అంబేద్కర్**

**హైదరాబాద్, అక్టోబర్ 9 (మన మీ వార్త ):**

సికింద్రాబాద్‌లోని లాలాగూడ రైల్వే డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పూల పండుగ బతుకమ్మను పురస్కరించుకుని కళాశాల ప్రాంగణంలో పండుగ సందడి నెలకొంది. రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలు, విద్యార్థినుల ఆటపాటలు, ఉత్సాహభరితమైన సాంస్కృతిక కార్యక్రమాలతో కళాశాల ఆవరణ పండుగ శోభను సంతరించుకుంది.

ఈ వేడుకలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుశీల్ తుకారాం అంబేద్కర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, మహిళల సాంస్కృతిక వైభవానికి, ప్రకృతితో మానవ సంబంధానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడంలో కళాశాలల్లో నిర్వహించే ఇలాంటి పండుగ వేడుకలు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటాయని తెలిపారు.

విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు మన ప్రాంతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. బతుకమ్మ పండుగ ద్వారా ప్రకృతి పట్ల ప్రేమ, ఐక్యత, సోదరభావం, సామూహిక స్ఫూర్తి వంటి విలువలను అలవరచుకోవచ్చని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా బతుకమ్మ పాటలు, సంప్రదాయ ఆటపాటలతో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను మరింత ఆకర్షణీయంగా మార్చారు. పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయబద్ధంగా సంబరాలు జరుపుకోవడంతో కళాశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణం నెలకొంది.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన సీనియర్ డివిజనల్ సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్ అధికారి యానా సృజన్ కుమార్‌కు కళాశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థినుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఆసక్తిని, గౌరవాన్ని మరింత పెంపొందించాయి.

# వరంగల్ సమాజంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిది.







**- డియస్ జగన్ రాష్ట్ర సామాచార అదనపు సంచాలకులు.**

**- సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకం వారి చురుకైన అత్యంత విలువైనది.**

**మన మీ వార్త అక్టోబర్ 09 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :**

డి స్ జగన్ రాష్ట్ర పౌర సమాచార అదనపు సంచాలకులు అభిప్రాయపడ్డరు.
వరంగల్ ప్రెస్ వేదికగా లయన్స్ క్లబ్ 320ఖీ జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా జల్లా జర్నలిస్టులు సత్కార కార్యక్రమ కార్యక్రమంలో డియస్ జగన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వరంగల్లో సుధీర్ఘ కాలంగా పని చేసిన తాను జర్నలిస్టు సోదరులతో జిల్లా అభివృద్ధి పరంగా ఎన్నో సూచనలు తీసుకోవడం వాటిని జిల్లా అధికారులకు అందచేయడం వల్ల ప్రభుత్వ కార్యక్రమాల అమలు విజయవంతమైందని తెలిపారు...
దేశ ప్రజలు మెచ్చే జాతర మేడారం విజయవంతం కావడానికి జర్నలిస్టుల క్రుషి గొప్పదని తెలిపారు.కార్యక్రమంలో నాటి తరం నేటి తరం జర్నలిస్టుల కలయిక గొప్ప అనుభూతిగా వర్ణించారు.
లయన్స్ ఇంటర్నేషనల్ ఎన్నడు లేని విధంగా వరంగల్ జిల్లాలో జిల్లా పూర్వ పౌర సంబంధాల అధికారులతో పాటు వివిధ హోదాల్లో స్థిరపడిన అధికారులను గత మూడు దశాబ్దాల కాలంగా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులను ఘనంగా ప్రోగ్రాం కమిటి చేర్మన్ సీనియర్ జర్నలిస్టు పి.వి.మదన్ మోహన్ అధ్యక్షతన ఘనంగా సత్కరించింది.

సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ జిల్లా పౌర సంబందాల అధికారిగా చాల కాలంగా పనిచేసిన తనకు జర్నలిస్టు సోదరులతో మమేకమైన సంబంధం వుందని జిల్లా కనుమరుగైన కళా రంగ సంస్థలను ఆదుకునేందుకు కాకాతీయ కళా వైభవం,శతరూప కార్యక్రమాలను నిర్వహించిన సంధర్భాన్ని గుర్తు చేశారు.ప్రభుత్వ కార్యక్రమ విజయంలో పాత్రికేయుల క్రుషి మరువరానిదని పేర్కొన్నారు.
వరంగల్లులో ఏపిఆర్ఓ గా ప్రారంభమైన ప్రస్థానం మూడు దశాబ్దాలు కొనసాగి ఈ జిల్లాతో విడదీయరాని సంబంధం అని పేర్కొన్నారు.
సమాచార శాఖ పూర్వ జాయింట్ డైరెక్టర్ మనోహర చారి చాలకాలం తరువాత లయన్స్ క్లబ్ కార్యక్రమం వల్ల వరంగలకు వచ్చే అవకాశం దక్కింది దీనకి కారణం సీనియర్ జర్నలిస్టులు...
మారతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులు ప్రుత్తి నైపుణ్యాన్ని పెంచ కావాలని కోరారు.
జిల్లా లయన్స్ గవర్నర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి యేటా క్యాలండర్ ఆఫ్ ఈవెంట్స్ లో భాగంగా ప్రతి సంవత్సరం సమాజసేవలో ముందుండే జర్నలిస్టులు,వైద్యులు, ఇంజనీర్లను సత్కరించడం తమ ఆనవాయితీ అని ఈ సందర్భంగా తమ సంస్థ సభ్యులు పి.వి.మదన్ మోహన్ జర్నలిస్టు సత్కార కార్యక్రమాన్ని భుజాన వేసుకొని అరవై మంది జర్నలిస్టులతో పాటు పూర్వ డిపిఆర్వోలను భాగస్వామ్యం చేయడం మహత్తర విషయం. గతంలో స్వచ్చంద సంస్థ అధ్యక్షునిగా నా ప్రయాణం డిపిఆర్ఓలతో కొనసాగిందని గుర్తుచేశారు.
కార్యక్రమ చేర్మన్ సీనియర్ జర్నలిస్టు లయన్ మదన్ మోహన్ మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాల జర్నలిజం కాలంలో అనేకమంది జర్నలిస్టులు తన పట్ల సోదర భావం ప్రకటించారని,
అందుకే లయన్స్ క్లబ్ ద్వార అందరిని కలువాకనే తలంపే జర్నలిస్టు హానరింగ్
ఇందులో ప్రత్యేకత మానస పుత్రిక ప్రెస్ వేదిక ద్వార మిత్రులను కలువడం..
ఆకాశావాణి విలేఖరిగా జీవన ప్రస్థానంలో జిల్లా కలెక్టర్ ,యస్పీలతో
పాటు డిపిఆర్వోలతో వున్న అనుబంధం ప్రెస్ క్లబ్ ఏర్పాటు స్వంత భవనానికి స్థలం భవనానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.
ఈ కార్యక్రమంలో విడిజి1 రమణా రెడ్డి, పిఆర్వో అజీత్,చీఫ్ కోఆర్డినేటర్ టి. నరేందర్ పిడిజిలు కన్నా ,పొట్లపల్లి శ్రీనివాస్ రావు,అద్యక్ష కార్యదర్శులు వైద్యం రాజ గోపాల్,నరహరి,పరికిపండ్ల వేణు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో
కేశవమూర్తి,లెనిన్,
అనీల్,తడక రాజనారయణ,
రమణ,గుల్షన్,సోని,దయాసాగర్
రవీందర్ రావు,కెకె,క్రిష్ణ మోహన్ ,పెద్దీశ్
రాజేంద్రప్రసాద్,
మనోహర్ రావు,వెంకటరత్నం,సాయిరాం,యంసాని శ్రీనివాస్ వంశీ మోహన్ తో పాటు సుధీర్ఘకాలంగా ఫోటో జర్నలిస్టు సేవలందిన సకినాల శ్యాం,దాసరి శ్రీనివాసులు కొలనుపాక కుమారస్వామి, (మన మీ వార్త వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి)
తదితరులను ఘనంగా సత్కరించారు. ..
సీనియర్ జర్నలిస్టు లయన్ పెండెం వేణుమాధవ్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

# నేటి విద్యార్థి యువతకు చేగువేరా స్ఫూర్తి - ఏఐఎస్ఎఫ్







**- ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శి. హరీష్, ఎండీ అన్వర్**

**బోడుప్పల్ సర్కిల్ అక్టోబర్ 09(మన మీ వార్త):**

ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో, శుక్రవారం స్థానిక ఉప్పల్ డిపో కార్యాలయం వద్ద చేగువేరా 59వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో , ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ , ఎండీ అన్వర్ మాట్లాడుతూ....
చేగువేరా పేరు వింటేనే నరనరాల్లో చైతన్యం ప్రవహిస్తుంది. యుద్ధానికి సిద్ధమై వెన్నెముక నిటారుగా చేగువేరా అని హృదయం కలవరిస్తుంది. దేహం నలుమూలల అణువణువు నిప్పు రవ్వై వెలిగిపోతుంది.ఎర్నోస్టో చేగువేరా 1928 జూన్ 14 న అర్జెంటీనా దేశంలో రోసారియా పట్టణంలో జన్మించి బ్యూనాస్ ఎయిర్స్ యూనివర్సిటీలో మెడిసిన్ పూర్తి చేసిన అనతి కాలంలోనే లాటిన్ అమెరికా తిరిగి అక్కడున్న ప్రజలందరి బ్రతుకులు మార్చడం కోసం ఏ మెడిసిన్ ఇవ్వగలం అని మదనపడుతున్న తరుణంలో 1955 మెక్సికో క్యూబా ప్రవాస విప్లవకారుడు ఫెడల్ కాస్ట్రోతో పరిచయం ఏర్పడింది. క్యూబా విప్లవంలో డాక్టర్ గా చేరాడు.దోపిడీకి గురవుతున్న ప్రజలకు విప్లవాత్మక మెడిసిన్ అవసరమని భావించి విప్లవకారుడిగా పరిణితి చెంది విప్లవ గెరిల్లా దళానికి నాయకుడయ్యాడు. క్యూబా స్వాతంత్ర్యం కోసం ఆస్థమా వ్యాధిని సైతం లెక్క చేయకుండా చే నిజమైన గెరిల్లా నాయకుడయ్యాడు. 1959 లో ఆవిష్కృతమైన స్వాతంత్ర్య క్యూబాలో చే గువేరా పరిశ్రమల మంత్రిగా, జాతీయ బ్యాంకు అధ్యక్షుడిగా,రక్షణ కేంద్రాల అధిపతిగా, ఆర్థిక, మైత్రి బృందాల సభ్యులుగా ఎన్నో బాధ్యతలను తన 39 ఏండ్ల ప్రాయంలోనే నిర్వహించాడు. 1965 లో క్యూబాని వదిలి ఎన్నో దేశాలను తిరిగాడు. బొలివియా ప్రజలను విముక్తి చేసే బాధ్యతని తన భుజాలపై వేసుకొని "కమ్యూనిస్ట్ గెరిల్లా దళాన్ని" స్వయంగా తయారు చేసుకుని విప్లవోద్యమాన్ని నిర్మించి నాయకత్వం వహించాడు. బొలివియా నియంత సైన్యాన్ని గడగడలాడించాడు. ఆ క్రమంలోనే అమెరికా సిఐఏ ఆయుధ సంపత్తుఅంత బొలివియా సైన్యానికి మద్దతు పలికి కుట్రపన్ని 1967 అక్టోబర్ 9 న చే ని మట్టుబెట్టడం జరిగింది. ఆయన పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువత, "విద్యా, ఉపాధి, ఆర్థిక, సామజిక" అసమానతలపై పోరాటాలు కొనసాగించాలని తెలియజేయడం జరిగింది.లి ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, వెంకటేష్, సన్నీ, సిద్దార్థ, వినయ్,చరణ్, ప్రవీణ్, మహేష్, ప్రణయ్ తదీతరులు పాల్గొన్నారు.

## పత్తిపాకలో ఘనంగా బొడ్డెమ్మ నిమజ్జనం



**పరకాల ప్రతినిధి మన మీ వార్త :**

హనంకొండ జిల్లా పరకాల శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో రెడ్డి సంఘం మహిళా సంఘం ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు బొడ్డెమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజూ మహిళలు భక్తిశ్రద్ధలతో బొడ్డెమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, సంప్రదాయబద్ధంగా వేడుకల్లో పాల్గొన్నారు.

తొమ్మిది రోజుల వేడుకలు ముగియడంతో ఈరోజు గ్రామంలోని ఐజల్ వాటర్ ప్లాంట్ సమీపంలో బొడ్డెమ్మ నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బొడ్డెమ్మకు పూజలు చేసి, మేళతాళాలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## తూము విప్పిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్

**శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (9):**





వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో చెరువుల్లో నీటి నిల్వలు తగ్గిపోతుండగా,బోర్లు సైతం అడుగంటుతున్న పరిస్థితుల్లో చెరువులోని నీటిని కొందరు వ్యక్తులు అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పశువులకు తాగునీరు కూడా అందని పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉన్నప్పటికీ,కొందరు వ్యక్తులు చెరువు తూమును విప్పి నీటిని వృథాగా విడుదల చేస్తున్నారని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండల పరిధిలోని గంగయ్యపల్లి గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గంగ సముద్రం చెరువులోని నీటిని కొందరు వ్యక్తులు తూము ద్వారా బయటకు విడుదల చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే నీటి నిల్వలు తగ్గిపోతున్న తరుణంలో చెరువులోని నీటిని ఇలా తరలిస్తే భవిష్యత్తులో పశువులకు తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చెరువులో అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన సమయంలో నిబంధనలకు విరుద్ధంగా తూమును విప్పి నీటిని విడుదల చేయడం సరికాదని రైతులు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తూమును విప్పిన వ్యక్తులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, తూము నుంచి బయటకు వెళ్తున్న నీటిని తక్షణమే నిలిపివేయాలని కోరుతున్నారు.చెరువులోని నీటిని సంరక్షించి పశువులకు,గ్రామ అవసరాలకు అందుబాటులో ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బీజేపీ జిల్లా లేబర్ సెల్ మీడియా కన్వీనర్‌గా కె. గురునాథ రావు నియామకం






**బోడుప్పల్ సర్కిల్ అక్టోబర్ 09(మన మీ వార్త) :**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర లేబర్ సెల్ కన్వీనర్ అందె శ్రీనివాస్, జిల్లా లేబర్ సెల్ కన్వీనర్ దాసరి మహేష్ యాదవ్ చేతుల మీదుగా శుక్రవారం రోజున మేడ్చల్ రూరల్ జిల్లా లేబర్ సెల్ మీడియా కన్వీనర్ గా కె. గురునాథ రావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురునాథ రావు మాట్లాడుతూ... తాను జిల్లా లేబర్ సెల్ మీడియా కన్వీనర్ గా నియమితులైనందుకు సంతోషం ప్రకటిస్తూ, పార్టీ నియమాలను తప్పకుండ పాటిస్తానని, ఇచ్చిన ఈ బాధ్యతను అంకిత భావంతో, పారదర్శకంగా పనిచేస్తానని, పార్టీ అభివృద్ధి కోసం ఎనలేని సేవలు, తగు కృషి చేస్తానని అలాగే తన సేవలను గుర్తించి నా పదవి కోసం సహాయ పడిన రాష్ట్ర లేబర్ సెల్ కన్వీనర్ అందె శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీనివాస్, జిల్లా లేబర్ సెల్ కన్వీనర్ దాసరి మహేష్ యాదవ్ , రుణపడి ఉంటానని పత్రికా ముఖంగా తెలియాచేశారు.

## అంగన్ మిలన్ సేవా"బీజేపీ సేవా సంకల్ప్ అభియాన్



**శేరిలింగంపల్లి :** మదినగూడ డివిజన్ లో, మండల ప్రజా పరిషత్ "అంగన్ మిలన్ సేవా" కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది,బీజేపీ సేవా సంకల్ప్ అభియాన్ - 2026, సందర్భంగా,ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజాసేవను పురస్కరించుకొని, మదినగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షులు వై రాజు యాదవ్ ఆధ్వర్యంలో, గంగారం గ్రామం అంగన్వాడీ,కేంద్రంలో,"అంగన్ మిలన్ సేవా" కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అంగన్వాడీ కేంద్రన్నీ సందర్శించి కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలు ప్రక్రియ గురించి చర్చించి, అనంతరం అంగన్వాడీ సిబ్బందిని, శాలువాతో సత్కరించి, పిల్లలకు పండ్లు,బిస్కెట్లు మరియు ఆట వస్తువులు పంపిణీ చేయడం జరిగింది,ముఖ్య అతిథిగా, డాక్టర్ అజిత్ సేనాపతి బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ మేరీ మేడంగారు మరియు సీనియర్ నాయకులు దేవల్ యాదవ్ ,మాజీ కౌన్సిలర్ రమణయ్య సత్యనారాయణ రాజు ఓబీసీ మోర్చా సురేష్ కుర్మ రంగారెడ్డి డిస్ట్రిక్ట్ ఓబిసి మోర్చా కార్యదర్శి రామ్ రెడ్డి రామ్మోహన్ శేఖర్ ముదిరాజు అశోక్ ముదిరాజ్ స్వామి నరసింహ యాదవ్ రాజు ముదిరాజ్ దేవేందర్ దేవేందర్ రావు పాలెం శ్రీనివాస్ యాదవ్ , బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనరు.

## పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి.

**రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ - కొత్వాల.**



ఖమ్మం-నల్గొండ- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కుకు అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ తమ ఓటును నమోదు చేసుకోవాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్, పాల్వంచ సొసైటీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గ్రాడ్యుయేట్ యువకులు తమ సమస్యలను శాసనమండలిలో వినిపించేందుకు ప్రతి ఒక పట్టభద్రుడి భాగస్వామ్యం ఎంతో అవసరం అన్నారు. అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందు తప్పనిసరిగా ఓటర్ నమోదు చేయించుకోవాలని అన్నారు. నిర్ణీత గడువు లోగా అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేయించుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కొత్వాల అన్నారు. పట్టభద్రుల ఆశయాలను శాసనమండలిలో బలంగా వినిపించే అవకాశం కాంగ్రెస్ అభ్యర్థిని ఎన్నుకోవడం ద్వారా కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు విధిగా పట్టభద్రుల ఓట్లు నమోదు చేయించేలా కృషి చేయాలి - కొత్వాల ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పట్టభద్రుల ఓట్లు విధిగా నమోదు చేయించేలా కృషి చేయాలని కొత్వాల పిలుపు నిచ్చారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త (గ్రాడ్యుయేట్) తమ ఓటును నమోదు చేసుకోవడంతో పాటు తమకు తెలిసిన వారి ఓట్లు కూడా నమోదు చేయించేలా కృషి చేయాలని కొత్వాల కోరారు.

## నార్కెట్‌పల్లి ఎస్ఐ బంగారం రికవరీ వివాదం - ఎస్ఐ పై వేటు



**నల్గొండ :** నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ నార్కెట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం కేసులో స్వాధీనం చేసుకున్న బంగారం రికవరీలో కొంత బంగారం పక్కదారి పట్టిందనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఆరోపణల నేపథ్యంలో నార్కెట్‌పల్లి ఎస్ఐ ని జిల్లా ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యవహారంలో మరో అధికారిపై కూడా ఆరోపణలు ఉన్నాయంటూ ప్రచారం జరుగుతోంది. ఆ అధికారిపై చర్యలు లేకపోవడంపై పోలీస్ శాఖలో విమర్శలు వినిపిస్తున్నాయి.

## బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి ప్రతీక..బతుకమ్మ కు అధికారిక ఘనత తెచ్చిన కేసీఆర్...

**ప్రజలందరికీ బతుకమ్మ, శరన్నవరాత్రుల శుభాకాంక్షలు..మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి**



**సూర్యాపేట :** మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులందరికీ మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు. శనివారం పితృ అమావాస్యతో ప్రారంభమయ్యే బతుకమ్మ ఉత్సవాలతో పాటు ఆదివారం నుంచి ప్రారంభమయ్యే దేవి శరన్నవరాత్రోత్సవాలు ఐక్యతతో, ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఎక్కడా లేనివిదంగా ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే బతుకమ్మ తెలంగాణ ఉద్యమంతో ఖండాంతరాలకు విస్తరించిందని తెలిపారు. పోరాడి సాధించిన తెలంగాణలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక గుర్తింపునిచ్చి అధికారికంగా నిర్వహించుకునేలా చేసిన ఘనత ఆనాటి మన ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఆనాటి నుంచే బతుకమ్మ పర్వదినాన్ని అధికారికంగా జరుపుకుంటున్నామన్నారు. ఎంగిలి పువ్వు తో ప్రారంభమయ్యే బతుకమ్మ, దేవీ నవరాత్రుల పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ ఆయన బతుకమ్మ, దేవీ శరన్నవరాత్రోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# కవయిత్రి మొల్లమాంబ విగ్రహ ప్రతిష్ఠకు మార్గం సుగమం!

- ఏళ్ల నిరీక్షణకు తెర.. మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి శాలివాహన సంఘం నాయకుల కృతజ్ఞత

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 9 మీ వార్త :**

**వనపర్తి జిల్లా న్యూస్ :** కవయిత్రి మొల్లమాంబకు సముచిత గౌరవం కల్పించాలన్న శాలివాహనుల ఏళ్ల నాటి ఆకాంక్ష నెరవేరే దిశగా అడుగులు పడుతున్నాయి. వనపర్తి జిల్లా కేంద్రంలో మొల్లమాంబ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేయడంతో విగ్రహ ప్రతిష్ఠకు మార్గం సుగమమైంది. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చొరవతో ఈ ప్రతిపాదన ముందుకు సాగిందని శాలివాహన సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

**మొల్లమాంబకు సముచిత గౌరవం కల్పించే దిశగా అడుగు!**

మహనీయుల సేవలను స్మరించుకోవడమే కాకుండా, వారి చరిత్రను భావితరాలకు అందించాలనే సంకల్పంతో సెప్టెంబర్ 30న కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ విజ్ఞప్తికి స్పందించిన ఎమ్మెల్యే సహకారంతో అదే రోజు మున్సిపల్ కౌన్సిల్‌లో విగ్రహ ఏర్పాటుకు తీర్మానం చేసినట్లు సంఘం నాయకులు తెలిపారు. దీంతో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మొల్లమాంబ విగ్రహ ఏర్పాటు కల సాకారమయ్యే దిశగా కీలక ముందడుగు పడిందని పేర్కొన్నారు.

**ఎమ్మెల్యే, మున్సిపల్ పాలకవర్గానికి ధన్యవాదాలు...**

మొల్లమాంబ విగ్రహ ప్రతిష్ఠకు సహకరించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధు గౌడ్, తీర్మానానికి సహకరించిన కౌన్సిలర్లకు శాలివాహన సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహనీయుల చరిత్రను గౌరవించడం సమాజానికి స్ఫూర్తినిస్తుందని, మొల్లమాంబ విగ్రహ ఏర్పాటు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

**త్వరలో భూమిపూజ.. విగ్రహ ప్రతిష్ఠపై ఆశలు!**

మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం తొలి అడుగు మాత్రమేనని, తదుపరి పనులను కూడా వేగవంతం చేసి విగ్రహ ప్రతిష్ఠను త్వరగా పూర్తి చేయాలని శాలివాహన సంఘం నాయకులు కోరారు. వారి విజ్ఞప్తికి స్పందించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి త్వరలోనే భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించినట్లు నాయకులు తెలిపారు. దీంతో మొల్లమాంబ విగ్రహ ఏర్పాటు త్వరలో కార్యరూపం దాల్చుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



**కృతజ్ఞతలు తెలిపిన సంఘం నాయకులు...**

మున్సిపల్ కౌన్సిలర్ బొడ్డుపల్లి పరశురాం ఆధ్వర్యంలో శాలివాహన సంఘం నాయకులు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకుడు బొడ్డుపల్లి నరసింహ, వనపర్తి టౌన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి వెంకటేష్, టౌన్ గౌరవ అధ్యక్షుడు మన్నెంకొండ, బొడ్డుపల్లి మణ్యం, బొడ్డుపల్లి వెంకటయ్య, బొడ్డుపల్లి లక్ష్మణ్, బొడ్డుపల్లి రవి, గుణగంటి లక్ష్మీనారాయణ, గుణగంటి అంజి, సూర్యవంశం శివ, సతీష్, చిన్న, రమేష్, రాజు, గుణగంటి పవన్, నాగపూర్ అంజి, గుణగంటి లోకేష్, గుణగంటి యాదగిరితో పాటు పలువురు యువకులు పాల్గొన్నారు...

# తెలంగాణ రెస్టారెంట్లు, బార్ ఓనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష!

- ప్రభుత్వం మూడు నెలల నుంచి మా సమస్యలను పట్టించుకోకుండా మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తోంది!
- సీఎం రేవంత్‌రెడ్డి గారు మా బాధలను కాపాడండి.. మాకు జీవనోపాధి కల్పించండి
- రెస్టారెంట్లు, బార్ల సమస్యలపై యాజమాన్యాల ఆవేదన

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 9 మీ వార్త :**

**వనపర్తి జిల్లా న్యూస్ :** రెస్టారెంట్లు, బార్ల నిర్వహణకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రెస్టారెంట్ అండ్ బార్ ఓనర్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోంది. గత మూడు నెలలుగా తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, దీంతో వ్యాపార నిర్వహణలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. తమకు న్యాయం చేసి, జీవనోపాధిని కాపాడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరుతున్నాయి.

**రెస్టారెంట్లు, బార్ల యాజమాన్యాల ప్రధాన డిమాండ్లు...**

1. ప్రివిలేజ్ ఫీజులపై స్పష్టత ఇవ్వాలి!
కొత్తగా ప్రివిలేజ్ ఫీజులను సక్రమంగా అమలు చేయాలని, బార్ల నిర్వహణకు సంబంధించిన విధివిధానాలపై స్పష్టత ఇవ్వాలని యాజమాన్యాలు కోరుతున్నాయి.
2. వైన్ షాపుల అంశంపై ప్రభుత్వం స్పందించాలి!
వైన్ షాపుల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల తమ వ్యాపారాలపై పడుతున్న ప్రభావాన్ని పరిశీలించి, సమస్యలకు పరిష్కారం చూపాలని అసోసియేషన్ విజ్ఞప్తి చేస్తోంది. 3. బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలి!బెల్ట్ షాపుల నిర్వహణపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని యాజమాన్యాలు కోరుతున్నాయి. అయితే మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ పరిధుల్లోనూ బెల్ట్ షాపులు ఉన్నాయని, ఈ విషయంలో సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించాలని పేర్కొంటున్నాయి.మూడు నెలలుగా సమస్యలు.. ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి,తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం లభించడం






లేదని రెస్టారెంట్లు, బార్ల యాజమాన్యాలు పేర్కొంటున్నాయి. వ్యాపారాల నిర్వహణతో పాటు వాటిపై ఆధారపడిన కార్మికుల జీవనోపాధి కూడా ముడిపడి ఉందని, ప్రభుత్వం తమ సమస్యలను సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలని కోరుతున్నాయి.ముఖ్యమంత్రికి యాజమాన్యాల విజ్ఞప్తి.రాష్ట్రంలోని రెస్టారెంట్లు, బార్ల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, సంబంధిత అధికారులతో చర్చించి స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని అసోసియేషన్ కోరుతోంది. తమ డిమాండ్లను పరిశీలించి, వ్యాపార నిర్వహణకు అనుకూలమైన పరిష్కారాలు చూపాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేస్తోంది...

# కాడ్లకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.

**మనోహరాబాద్,అక్టోబర్ 09 మన మీ వార్త ప్రతినిధి :**

కాడ్లకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోకడ్లకల్ పాఠశాలలో ఈరోజు మధ్యాహ్నం రెండున్నర గంటలకు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను కడ్లకల్ గ్రామ పంచాయతీ ప్రథమ పౌరురాలు, గౌరవ సర్పంచ్ సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు.

అనంతరం సర్పంచ్ విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని అందరిలో ఆనందోత్సాహాలను నింపారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సర్పంచ్ చురుకైన



భాగస్వామ్యం విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముప్వ హరికృష్ణ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ



తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ప్రేమకు, పూల పండుగ వైభవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందుతుందని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కుచారంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు.

**మనోహరాబాద్,అక్టోబర్ 09 మన మీ వార్త ప్రతినిధి :**

మండల పరిధిలోని కూచారం గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో మధ్యాహ్నం రెండున్నర గంటలకు ప్రిన్సిపల్ తోటి టీచర్ల ఆధ్వర్యంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయురాలు బతుకమ్మ సంబరాలు ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని అందరిలో ఆనందోత్సాహాలను నింపారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, పూలతో అలంకరించి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను పాటించారు

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల



ఆత్మగౌరవానికి, ప్రకృతి ప్రేమకు, పూల పండుగ వైభవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందుతుందని తెలిపారు. సిబ్బందితో పాటు విద్యార్థులు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.



అమ్మ నాన్నలు సెలవులకు తీసుకు వెళ్లడానికి వచ్చి బయట వారు వస్తారని ఎదురు చూపులు విద్యార్థినిలు బతుకమ్మ ఆటపాటలతో ఉంటూ ఆ సంబరంలో ఇంటికి ఇప్పుడే వెళ్లాలా అనే ఉద్దేశంతో రెండు మూడు గంటలు బతుకమ్మ పాటలతో ఆడుతు పాడుతు ఉత్సాహంగా ఉన్నారు. అమ్మ నాన్నలు తొందరగా ఇంటికి చేరుకోవాలని ఆత్రుతతో బయట కిటికీల నుంచి తమ పిల్లల ఆటల ఆటపాటలను చూసి బయటనే ఆనందోత్సవంతో తిలకించారు తెలంగాణ సాంప్రదాయానికి బతుకమ్మ పండుగ ఆడపిల్లలకుచాలా ప్రాముఖ్యమైనదని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు.

# “ఓట్ల దొంగతనం” జరుగుతోంది

దేశంలో “ఓట్ల దొంగతనం” జరుగుతోందంటూ తాము చేసిన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు సమర్పించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తమను కోరినట్లు లోక్‌సభ విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ వెల్లడించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ చుట్టూ అలుముకున్న వివాదంపై శుక్రవారం ఇండియా కూటమి నేతలు రాష్ట్రపతిని కలిసిన అనంతరం ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ సహా పలువురు విపక్ష నేతల ప్రతినిధి బృందం రాష్ట్రపతి భవన్‌లో ద్రౌపది ముర్ముతో సమావేశమైంది. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని, భారత ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ వారు రాష్ట్రపతికి ఒక వినతిపత్రం సమర్పించారు.



సమావేశం అనంతరం రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ కలిసి భారత ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని రాష్ట్రపతికి తెలియజేశామని చెప్పారు. “మా ఆరోపణలను నిరూపించేందుకు ఆధారాలు ఇవ్వాలని ఆమె కోరారు. ఆమెకు సమయం ఉన్నప్పుడు తప్పకుండా ఆధారాలను సమర్పిస్తాం” అని రాహుల్ తెలిపారు. రాష్ట్రపతి తమ వాదనలను తిరస్కరించలేదని, ప్రశ్నించలేదని, సమావేశం సంతృప్తికరంగా జరిగిందని ఆయన పేర్కొన్నారు.

ఈ అంశంపై సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించి, ప్రధాన న్యాయమూర్తికి కూడా ఒక వినతిపత్రం అందజేస్తామని రాహుల్ ప్రకటించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. రాష్ట్రపతి తమ వాదనలను ఓపికగా విన్నారని తెలిపారు. “ఓట్ల దొంగతనంపై మేం నాలుగు రోజులుగా చేస్తున్న ఆందోళనల గురించి రాష్ట్రపతికి వివరించాం. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ చేసిన తీవ్రమైన తప్పిదాన్ని, ఎన్నికల కమిషన్ పనితీరుపై మా ఆందోళనలను తెలియజేశాం. ఈవీఎంలను పక్కనపెట్టి, బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు నిర్వహించాలని మేం డిమాండ్ చేశాం” అని ఖర్గే వివరించారు.

టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ.. “మేం వినతిపత్రం ఇచ్చాం. దీనిపై విచారణ జరుపుతానని, వివరాలు పరిశీలిస్తానని, ఆధారాలు కావాలని ఆమె చెప్పడాన్ని మేం సానుకూల దృక్పథంతో చూస్తున్నాం. దేశ ప్రజలు ఆందోళనగా ఉన్నారు, రాజ్యాంగ పరిరక్షకురాలిగా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆమెను కోరాం” అని అన్నారు.

ఈ ప్రతినిధి బృందంలో జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, ఎన్సీపీ–ఎస్పీ ఎంపీ సుప్రియా సూలే, సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీ, ఆర్జేడీ ఎంపీ మనోజ్ కుమార్ ఝా, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రాజీవ్ రాయ్ తదితరులు పాల్గొన్నారు. గత కొద్ది రోజులుగా ఎన్నికల కమిషన్, ఓటర్ల జాబితా సవరణ తీరుపై విపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే.

# ‘జెన్ జీకి భయపడుతున్న కేంద్రం

దిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (జజీపా) అక్టోబర్ 10న భారీ ఎత్తున నిరసన నిర్వహించనున్నట్లు పిలుపునివ్వగా దేశ రాజధానిలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇక్కడ మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రద్దు, ప్రజా రవాణాపై ఆంక్షలు విధించిన నేపథ్యంలో సీజేపీ నేతలు కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ నిరసనను అడ్డుకోవడానికి కేంద్రం దిల్లీని సైనిక కోటలా మార్చిందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్న సీజేపీ దీనికి బాధ్యత వహిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తుంది. ఇందులో భాగంగానే దిల్లీ జంతర్ మంతర్ వద్ద శనివారం నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపింది. ఈ క్రమంలోనే బెంగళూరు నుంచి తిరుగుపయనం అవుతూ ముంబై విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడారు సీజేపీ ఫౌండర్ అభిజీత్ దీప్కే. తమ నిరసనను అడ్డుకోవడానికి ప్రజల రాకపోకలపై ఆంక్షలు విధించడం సరికాదని, వారిని ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని ప్రశ్నించారు. శనివారం జంతర్ మంతర్ వద్ద నిర్వహించ తలపెట్టిన నిరసనను విరమించుకోబోమని స్పష్టం చేశారు. జెన్ జీని చూసి కేంద్రం భయపడుతోందని వ్యాఖ్యలు చేసిన దీప్కే- యువతను చూసి అంతగా భయపడుతుంటే దేశం మొత్తాన్ని మూసేయండని ఆగ్రహం వ్యక్తం చేశారు. దిల్లీ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాల ప్రైవేట్ ప్రాపర్టీ ఏం కాదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.




నిరసనల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఒకవైపు చెబుతూనే, మరోవైపు మెట్రో స్టేషన్లు, రైళ్ల రాకపోకలపై ఆంక్షలు విధించడం వల్ల ప్రజలకు మరింత ఇబ్బంది కలగదా? అని ప్రశ్నించారు. కేంద్రం చర్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని అభిజీత్ తెలిపారు. కశ్మీర్, నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల నుంచి భద్రతా బలగాలను దిల్లీకి ఎందుకు తరలిస్తున్నారని, యువతను పాకిస్థానీలను చూసినట్లు చూస్తుందని దీప్కే మండిపడ్డారు. తనను అరెస్ట్ చేయడం వల్ల సమస్యలు పరిష్కారమవుతాయని ప్రభుత్వం భావిస్తే, ధైర్యముంటే తనను అరెస్ట్ చేయాలని సవాల్ విసిరారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ చేసిన దానికి ఆయన శిక్ష అనుభవించాలని, సర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇక దిల్లీలో ప్రస్తుత పరిస్థితులను ఎమర్జెన్సీతో పోల్చారు మరో సీజేపీ నేత సౌరవ్ దాస్. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పార్టీ కార్యకర్తలను నిర్బంధిస్తున్నారని, కొందరిని గృహ నిర్బంధం చేశారని ఆరోపించారు. ఆంక్షలు, పరిమితులతో దిల్లీని కోటలా మార్చారని విమర్శించారు.

**మెట్రో, రైళ్లపై ఆంక్షలు- సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు**

సీజేపీ నిరసనల నేపథ్యంలో రవాణా మార్గాలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలపై దాఖలైన విజ్ఞప్తులను పరిశీలించిన సుప్రీం కోర్టు గురువారం కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రధాన న్యాయమూర్తి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం స్పందిస్తూ- నిరసనల కారణంతో మెట్రో రైళ్లు, ప్రజా రవాణాను పూర్తిగా నిలిపివేయకూడదని స్పష్టం చేసింది. గురుగ్రామ్, గ్రేటర్ నోయిడా నుంచి దిల్లీకి వచ్చే విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వ్యాఖ్యానించింది. రవాణా సేవలపై తీసుకునే నిర్ణయాలను ప్రజలకు తప్పనిసరిగా ముందుగానే తెలియజేయాలని సూచించింది. నిరసనలకు జంతర్ మంతర్‌నే కొనసాగించాలా? ప్రత్యామ్నాయ ప్రదేశాన్ని చూడాలా? అనే అంశాన్ని కూడా కేంద్రం పరిశీలించాలని పేర్కొంది.

**దిల్లీ పోలీసుల ఉన్నత స్థాయి సమీక్ష- ఇంటర్నెట్ బంద్**

సీజేపీ నిరసనల నేపథ్యంలో దిల్లీ పోలీస్ కమిషనర్ హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్నతాధికారులు అత్యవసర సమావేశం నిర్వహించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. కేంద్ర హోం శాఖ ఆమోదంతో జంతర్ మంతర్ పరిసరాల్లో 4 కిలోమీటర్ల పరిధిలో అక్టోబర్ 9 రాత్రి 10 గంటల నుంచి అక్టోబర్ 10 రాత్రి 10 గంటల వరకు మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. న్యూదిల్లీ జిల్లా పరిధిలో దీంతో సెక్షన్ 163 అమల్లో ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరించారు. ఇంకా ‘యాన్ ఓపెన్ లెటర్ టు ఎవ్రీ సిటిజెన్’ పేరుతో ప్రతి ఒక్కరూ శాంతి భద్రతలకు సహకరించాలని పోలీసులు ఎక్స్ వేదికగా బహిరంగ లేఖను కూడా విడుదల చేశారు.

# నీట్ విధానంలో మరిన్ని సంస్కరణలు

ఈ ఏడాది నీట్ యూజీ 2026 ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణలు, పరీక్ష రద్దు నేపథ్యంలో ఈ వ్యవహారంపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తన రిపోర్టును విడుదల చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో పారదర్శకతను పెంచడానికి, అక్రమాలను అరికట్టేందుకు కీలక సంస్కరణలను ప్రతిపాదించింది. ఇక్కడ ఎన్టీఏ పార్లమెంటుకు (లోక్‌సభ, రాజ్యసభ) జవాబుదారీగా ఉండేలా చట్టపరమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని విద్యా వ్యవహారాలపై ఏర్పాటైన పార్లమెంటరీ స్థాయీ సంఘం సూచించింది. పరీక్షల నిర్వహణపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సహా ప్రజల్లో నమ్మకాన్ని నిలబెట్టడం చాలా ముఖ్యమని స్పష్టం చేసింది. పరీక్షలపై విశ్వాసం దెబ్బతినకుండా చూసేందుకు తగిన పార్లమెంటరీ వ్యవస్థను విద్యాశాఖ ప్రవేశపెట్టాలని కమిటీ తెలిపింది. పరీక్షల్లో అక్రమాలకు పాల్పడాలనుకునే వ్యవస్థీకృత నెట్‌వర్క్‌లు నిరంతరం కొత్త మార్గాలను అన్వేషిస్తుంటాయని, పరీక్ష నిర్వహణలోని బలహీనతలను ఉపయోగించుకునేందుకు చూస్తాయని పేర్కొంది.

ఈ నేపథ్యంలో అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ నీట్ యూజి 2026 పరీక్షను రద్దు చేయాల్సి రావడం మాత్రం సంస్థాగత, విధానపరమైన లోపాలను సృష్టిస్తోందని కాంగ్రెస్ ఎంపీ దిగ్విజయ సింగ్ నేతృత్వంలోని ఈ కమిటీ అభిప్రాయపడింది. అందుకే ఎన్టీఏలో తగినంత సిబ్బంది, పటిష్టమైన భద్రతా విధానాలు, స్పష్టమైన జవాబుదారీ వ్యవస్థలు ఉండాలని సూచించింది. ముఖ్యంగా చీూ ప్రశ్నాపత్రాలను తయారు చేసే అధ్యాపకులు, నిపుణుల గత చరిత్ర ముఖ్యంగా నైతికతను పరిశీలించడానికి ఒక ప్రత్యేక ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది. క్వశ్చన్ పేపర్లు తయారు చేసే వారికి కూడా ఏ ప్రశ్నలు పరీక్షలు వస్తున్నాయో ముందుగా తెలియకుండా ఉండేలా



ఎన్టీఏ పెద్ద క్వశ్చన్ బ్యాంకులను రూపొందించాలని స్పష్టం చేసింది.

**ఆటోమేటెడ్ సిస్టమ్ ద్వారా ప్రశ్నలు!**

ఇదే సమయంలో కంప్యూటర్ బేస్డ్ ఆటోమేటెడ్ సిస్టమ్ ద్వారా చివరి క్షణంలో ప్రశ్నలను ఎంపిక చేసే విధానం రావాలని కమిటీ పేర్కొంది. పెన్ అండ్ పేపర్ పద్ధతిలో నిర్వహించే నీట్‌లో ప్రశ్నా పత్రాల లీకేజీ ప్రమాదం ఎక్కువగా ఉందన్న కమిటీ, దీనిని అధిగమించడానికి నీట్ యూజీని పూర్తి స్థాయిలో కంప్యూటర్ బేస్డ్ టెస్టుగా నిర్వహించాలని రికమెండ్ చేసింది. ఇదే సమయంలో ప్రైవేట్ పరీక్షా కేంద్రాలపై ఆధారపడటాన్ని తగ్గించి, ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థలు, డిజిటల్ కేంద్రాల ద్వారానే ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని సూచించింది. కొన్ని కారణాల వల్ల పరీక్ష కేంద్రాలకు కొద్దిగా ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అండర్‌టేకింగ్ తీసుకొని పరీక్ష రాయడానికి అనుమతించాలని పార్లమెంటరీ ప్యానెల్ పేర్కొంది.

**మే 3న పరీక్ష- తర్వాత రద్దు- రీ ఎగ్జామ్!**

ఈ ఏడాది మే 3న దేశవ్యాప్తంగా 551 నగరాలు, విదేశాల్లోని 14 కేంద్రాల్లో నీట్ యూజీ పరీక్ష నిర్వహించగా, సుమారు 22 లక్షల మందికిపైగా విద్యార్థులు హాజరయ్యారు. అయితే వ్యవస్థీకృత ముఠాలు ప్రశ్నాపత్రాన్ని లీక్ చేశారన్న ఆరోపణలతో మే 12న ఎన్టీఏ ఈ పరీక్షను రద్దు చేసింది. తర్వాత కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో జూన్ 21న నీట్ యూజీ 2026 రీ ఎగ్జామ్ నిర్వహించారు. ఇక ఈ కేసును విచారించిన కేంద్ర దర్యాప్తు సంస్థ – ఒక కెమిస్ట్రీ లెక్చరర్‌ను అరెస్ట్ చేసింది. పరీక్షకు ముందే పుణెలోని ఒక స్పెషల్ కోచింగ్ క్లాస్‌లోని విద్యార్థులకు ఆయన ప్రశ్నలు, ఆప్షన్లు, సరైన సమాధానాల్ని చెప్పారని, అవి అసలు ప్రశ్నా పత్రంతో సరిపోలాయని సీబీఐ కూడా నిర్ధరించింది. ఈ నేపథ్యంలో విద్యార్థులు, ఇతర పౌర సమాజ సంస్థలు, ప్రతిపక్షాలు దీనిపై పెద్ద ఆందోళన నిర్వహించాయి. దిల్లీ జంతర్ మంతర్ కేంద్రంగా అభిజీత్ దీప్కే నేతృత్వంలో కాక్రోచ్ జనతా పార్టీ చేసిన నిరసనలు చాలా రోజులు కొనసాగాయి. ఈ క్రమంలోనే అప్పటి విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామాకు డిమాండ్ చేయగా, కొన్ని రోజులకు ఆయన తప్పుకున్నారు. ఆయన స్థానంలో ప్రహ్లాద్ జోషిని కేంద్రం విద్యాశాఖ మంత్రిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. అయినా అప్పటి నుంచి కాంగ్రెస్ సహా ఇతర విపక్ష పార్టీలు దేశంలో పరీక్షల నిర్వహణపై, విద్యా వ్యవస్థపై ప్రశ్నిస్తూనే ఉన్నాయి.

## ‘ఏ రంగంలోనూ గుత్తాధిపత్యాన్ని భారత్ అనుమతించదు’

భారత్‌లో ఏ రంగంలోనూ గుత్తాధిపత్యాన్ని అనుమతించదని కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అన్నారు. శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందించేందుకు భారత్‌లో తమ సంస్థను అనుమతించడం లేదని స్టార్‌లింక్ అధిపతి ఎలాన్ మస్క్ ఆరోపణలు చేసిన నేపథ్యంలో శుక్రవారం ఆయన ఈ మేరకు స్పందించారు. ప్రస్తుతం ఒక కంపెనీ గురించి అందరూ ఎక్కువగా చర్చిస్తున్నారని సింధియా తెలిపారు. వాస్తవానికి ఇప్పటికే మూడు కంపెనీలకు శాట్‌కామ్ లైసెన్సులు మంజూరు చేసినట్లు సింధియా వెల్లడించారు. అయితే, భద్రతా ప్రమాణాలు, నిర్దేశిత మార్గదర్శకాలను నెరవేర్చిన తర్వాతే ఆయా సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించగలవని సింధియా స్పష్టంచేశారు. ఫ్రీ మార్కెట్‌లో వినియోగదారులు తమకు నచ్చిన సేవలను ఎంచుకుంటారని, వారికి పలు ఆప్షన్లను అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. మస్క్‌కు మద్దతు తెలుపుతూ రాహుల్ చేసిన పోస్టుపైనా ఆయన మండిపడ్డారు. గతంలో ఒక నిర్దిష్ట వ్యక్తికి లైసెన్స్ ఇవ్వడంపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసిందని అన్నారు. ఇప్పుడు అదే వ్యక్తితో చేతులు కలిపి ఆయనకు లైసెన్స్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించడం ఆ పార్టీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని సింధియా విమర్శించారు.

**తీవ్ర దుమారం రేపుతున్న మస్క్ వ్యాఖ్యలు**

స్టార్‌లింక్‌ను భారత్‌లోకి రాకుండా కొందరు శక్తిమంతులు అడ్డుకుంటున్నారని ఎలాన్ మస్క్ ఇటీవల ఆరోపించారు. వారు టెలికాం రంగంలో గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారన్న మస్క్, ఇండియాకు అంబానీయే బాసా? అని అన్నారు. మస్క్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం దుమారం రేపుతున్నాయి. అయితే, మస్క్? వ్యాఖ్యలను భారత్ ఖండించింది. శాటిలైట్ ఇంటర్నెట్ సేవలపై స్టార్‌లింక్ సహా జియో, ఎయిర్‌టెల్ వంటి భారత సంస్థలు దరఖాస్తు చేసుకున్నాయని, ఇప్పటివరకు దేనికీ పూర్తిస్థాయి అనుమతులు ఇవ్వలేదని తెలిపింది. ఆ మూడు సంస్థలూ ఒకే దశలో ఉన్నాయని తెలిపిన ప్రభుత్వం భద్రతా ప్రమాణాల తనిఖీల తర్వాత మాత్రమే స్పెక్ట్రమ్ కేటాయింపులు ఉంటాయని వివరించింది. మరోవైపు, మస్క్ ఆరోపణల వెనుక భారతీయుల మీద ప్రేమ కంటే, తన వ్యాపార, అమెరికా వ్యూహాత్మక ప్రయోజనాలే దాగి ఉన్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దేశ భద్రతను పణంగా పెట్టి, భారత సంపదను కొల్లగొట్టే మస్క్ స్టార్‌లింక్ మనకు నిజంగా అవసరమా అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ప్రపంచంలో చౌకగా డేటా దొరికే భారత్‌లో ఈ వ్యవహారంపై నిపుణులు, నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఉక్రెయిన్, ఇరాన్, ఇజ్రాయెల్ వంటి దేశాల్లో స్టార్‌లింక్ సేవలను అమెరికా తన భౌగోళిక రాజకీయ ప్రయోజనాల కోసం ఒక ఆయుధంగా వాడుకుంటోందని అలాంటి సాంకేతికత విషయంలో భారత ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించడం సమంజసమేనని విశ్లేషకులు చెబుతున్నారు. మస్క్ చెబుతున్న ‘చౌక’ ఇంటర్నెట్ వాదనను నెటిజన్లు, నిపుణులు డేటాతో సహా తీవ్రంగా ఎండగడుతున్నారు. ప్రస్తుతం భారత్‌లో 100 ఎంబీపీఎస్ వేగమున్న ఇంటర్నెట్ కోసం నెలకు సగటున రూ.700 నుంచి రూ.900 రూపాయలు మాత్రమే ఖర్చవుతోంది. అదే చైనాలో రూ.2,000 నుంచి రూ.3,000 వరకు ఉంది. కానీ, మస్క్ స్టార్‌లింక్ ఇంటర్నెట్ వాడాలంటే నెలకు రూ. 8,000 చెల్లించాలి. దానికి తోడు పరికరాల ఇన్‌స్టాలేషన్ కోసం అదనంగా వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుందని నెటిజెన్లు పోస్టులు పెడుతున్నారు. నెలకు ఏడు వందలు కట్టే భారతీయులకు, రూ. 8,000కు పైగా వసూలు చేసే స్టార్‌లింక్ ఏ రకంగా చౌక అవుతుందని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఇది కచ్చితంగా దేశ సంపదను భారీగా కొల్లగొట్టి బయటకు తరలించడమేనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు భారత టెలికాం రంగంలో పోటీ కొరవడి కేవలం కొన్ని సంస్థల ఆధిపత్యమే కొనసాగుతోందన్న మస్క్ వాదనలో నిజం లేకపోలేదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. డేటా ధరలు తక్కువగా ఉన్నప్పటికీ, నెట్‌వర్క్ నాణ్యత మాత్రం నాసిరకంగా ఉంటోందని టెలికాం రంగంలో పోటీ పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని మరికొందరు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

## వ్యాపారానికి కాదు, గుత్తాధిపత్యానికే మేము వ్యతిరేకం

దేశంలో ప్రతి వ్యాపార సంస్థకు కూడా సమానంగా అవకాశాలు ఉండాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. కేవలం రాజకీయ అండతోనే కొన్ని సంస్థలకు ప్రత్యేకంగా ప్రయోజనం కల్పించే విధానాన్ని అంతం చేసి, పోటీ వాతావరణాన్ని కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఆవిష్కరణలు, కష్టపడి పనిచేసే తత్వంపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థను నిర్మించడానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. భారత్‌లో స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలకు వాణిజ్యపర అనుమతులు ఇంకా లభించలేదని స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ వ్యాఖ్యానించిన నేపథ్యంలో ఈ చర్చ మొదలైంది. గురువారం రోజు మస్క్ చేసిన ఎక్స్ పోస్టుకు రాహుల్ బదులివ్వడం, మళ్లీ మస్క్ థ్యాంక్యూ చెప్పారు. తాను వ్యాపారాలకు వ్యతిరేకం కాదని, కేవలం గుత్తాధిపత్యానికే వ్యతిరేకమని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ మేరకు రాహుల్ తన వాట్సాప్ ఛానల్ ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ పురోగతి సాధించాలంటే ప్రతీ చిన్నా, పెద్ద వ్యాపార సంస్థకు సమాన అవకాశాలు కల్పించాలని, ఇందుకోసం లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ ఉండాలని డిమాండ్ చేశారు. మరోవైపు వివిధ రంగాల్లో పోటీని తగ్గించి గుత్తాధిపత్యాన్ని ప్రోత్సహిస్తోందని కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా విమర్శలు చేశారు. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలపై ఖర్గే, రాహుల్ గాంధీ శుక్రవారం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**ఇండియాకు అసలు బాస్ అంబానీనా?**

అంతకుముందు భారత చట్టాలు, నిబంధనలు అన్నీ పాటిస్తూ ఐదేళ్లుగా చూస్తున్నా స్టార్‌లింక్‌కు ఇండియాలో లైసెన్స్ రాలేదని, గుత్తాధిపత్యం చెలాయిస్తున్న కొందరు బడా వ్యాపారులు తమకు లైసెన్స్ రాకుండా అడ్డుకుంటున్నారని మస్క్ తెలిపారు. ఇంకా ఇండియాకు అసలు బాస్ అంబానీనా? అని మస్క్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనికి స్పందించిన రాహుల్ ‘వెల్‌కమ్ టు ఇండియా ఎలాన్. మరో వ్యక్తి గురించి కూడా తెలుసుకునే వరకు వెయిట్ చెయ్’ అని రిప్లై ఇచ్చారు. దీనికి మస్క్ మళ్లీ థ్యాంక్యూ చెప్పి, ఇది చాలా ఆందోళనకర విషయం అన్నారు. ఈ క్రమంలోనే ప్రతి వ్యాపార సంస్థకు ఇండియాలో సమాన అవకాశాలు ఉండాలని రాహుల్ ఓ వీడియోలో తెలిపారు. ఇదే సమయంలో కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే కూడా ఎక్స్ వేదికగా కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. మోదీ ప్రభుత్వ విధానాలు తమకు అనుకూలమైన పెట్టుబడిదారులకే అవకాశం ఇచ్చి ఆర్థిక వ్యవస్థపై నియంత్రణ కలిగి ఉండేలా ఉన్నాయని, దీని ద్వారా బీజేపీ ప్రయోజనాలు పొందుతోందని విమర్శలు గుప్పించారు. మొత్తానికే పోటీని అంతం చేసి గుత్తాధిపత్యం చెలాయిస్తున్న లేదా రెండు ప్రధాన సంస్థల ఆధిపత్యాన్నే ప్రోత్సహించడం ద్వారా ఆర్థిక వ్యవస్థ పునాదులు దెబ్బతింటున్నాయని ఖర్గే పేర్కొన్నారు. ఈ విధానాన్ని ఆర్థిక ఉగ్రవాదం (ఎకనామిక్ టెర్రరిజం) అని ఆయన అభివర్ణించారు.

**టెలికాం, విమానయాన రంగంలో పోటీనే లేదు: ఖర్గే**

తన వాదనకు బలం చేకూర్చేలా ఖర్గే ఉదాహరణలతో వివరించారు. ఇక్కడ టెలికాం, విమానయాన రంగాలను ఆయన ప్రస్తావించారు. 2014కు ముందు టెలికాం రంగంలో ఇండియాలో 13 సంస్థలు ఉండగా, ప్రస్తుతం 3 ప్రైవేట్ సంస్థలే మిగిలాయని ఖర్గే గుర్తు చేశారు. ఇంకా దేశీయ విమానయాన రంగంలో కూడా 2014కు ముందు వరకు 7 ప్రధాన సంస్థలు ఉండేవని, ప్రస్తుతం అక్కడా రెండు ప్రధాన సంస్థలే మిగిలాయని ఆరోపించారు. ఇంకా వీటికి తోడు డిజిటల్ పేమెంట్స్, ఫుడ్ డెలివరీ యాప్స్, సిమెంట్ వంటి రంగాల్లోనూ క్రమంగా పోటీ లేకుండా చేయడమే ప్రభుత్వ ప్రాధాన్యంగా మారిందని ఖర్గే విరుచుకుపడ్డారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు పెద్ద సంఖ్యలో మూతపడుతున్నాయని, యువత నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటోందని అన్నారు. ఇదిలా ఉండగా స్టార్‌లింక్ కమర్షియల్ లైసెన్స్ గురించి మస్క్ చేసిన ఆరోపణలను కేంద్రం తోసిపుచ్చింది. శాటిలైట్ కమ్యూనికేషన్ సేవలు అందించడానికి దరఖాస్తు చేసుకున్న అన్ని సంస్థలకు తాము సమాన అవకాశాలు కల్పిస్తున్నామని, వివక్ష లేని న్యాయమైన విధానం అమల్లో ఉందన్నారు. ఇక్కడ అవసరమైన భద్రతా పరిశీలనలు, స్పెక్ట్రమ్‌కు సంబంధించిన అనుమతులు పూర్తయ్యే వరకు ఏ సంస్థ కూడా వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించలేదని తెలిపింది. ఈ క్రమంలోనే స్టార్‌లింక్ అనుమతుల అంశం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

# అదృష్టం ఎవరిని వరించేనో!

-మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్సీ పదవుల కోసం ఆ సామాజిక వర్గాన్ని మినహాయిస్తే మిగిలిన సామాజిక వర్గాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు పోటీ పడుతున్నారు.

**ఆయా సామాజిక వర్గాల పోటీదారులు**

గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవులను ఆశిస్తున్న నాయకుల్లో యాదవ సామాజిక వర్గం నుంచి చరణ్ కౌశిక్ యాదవ్, లోకేశ్ యాదవ్, అంజన్‌కుమార్ యాదవ్, మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సునీతా ముదిరాజ్ ఉన్నారు. బ్రాహ్మణ సామాజిక వర్గం నుంచి ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, హనుమకొండకు చెందిన దయాసాగర్‌రావు, పవన్ మల్లాది పేర్లు వినిపిస్తున్నాయి. అదే విధంగా పద్మశాలి సామాజిక వర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే ఇరవత్రి అనిల్‌కుమార్, నల్గొండ డీసీసీ అధ్యక్షుడు ఖైలాశ్‌నేత, సిరిసిల్ల డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాసరావు, పీసీసీ ఉపాధ్యక్షుడు సంగిశెట్టి జగదీశ్‌రావు పోటీలో ఉన్నారు. ఎస్సీ సామాజిక వర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, దొమ్మాటి సాంబయ్య, మాజీ ఎంపీ, ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవులను ఆశిస్తున్న వారిలో ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**పద్మశాలి వర్గంలో పదవి ఎవరికో మరి!**

ఈ 3 పదవులను దక్కించుకోవడానికి ఆయా సామాజిక వర్గాల నాయకులు ఉన్నత స్థాయిలో లాబీయింగ్‌ను వేగవంతం చేశారు. పద్మశాలి సామాజిక వర్గానికి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవి ఇవ్వనున్నట్లు సిరిసిల్ల సభలో ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి స్వయంగా ప్రకటించారు. దీంతో తమకే ఆ పదవి దక్కాలంటూ పలువురు పోటీ పడుతున్నారు. వారిలో సిరిసిల్ల డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాసరావు తనకే అవకాశం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సీఎంకు, పీసీసీ నాయకత్వానికి సన్నిహితుడిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే ఇరవత్రి అనిల్ కుమార్ కూడా తనకే ఆ పదవి వస్తుందని ధీమాగా ఉన్నారు. అదేవిధంగా సంగిశెట్టి జగదీశ్?రావు సైతం తనకు కూడా అవకాశం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు కొండా బాపూజీ కుటుంబానికి ఎమ్మెల్సీ పదవి దక్కొచ్చని పార్టీలో చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ఈ నలుగురిలో ఎవరికి వర్తిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

**అధిష్ఠాన పెద్దలతో వేడుకోలు**



మరోవైపు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో యాదవ సామాజిక వర్గానికి తగిన ప్రాతినిధ్యం లేదని పేర్కొంటూ లైవ్‌స్టాక్ కార్పొరేషన్ ఛైర్మన్ చరణ్ కౌశిక్ యాదవ్ తనకు ఎమ్మెల్సీ పదవి దక్కుతుందని ఆశిస్తున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అత్యంత సన్నిహితుడిగా, ఖమ్మం జిల్లా బీసీ వాసిగా, ఉస్మానియా విశ్వవిద్యాలయం కేంద్రంగా జరిగిన ఉద్యమంలో కీలకంగా పనిచేసిన లోకేశ్?యాదవ్ కూడా తనకు ఎమ్మెల్సీ పదవి వస్తుందని ధీమాగా ఉన్నారు. ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్?రావు ఇప్పటికే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిసి తనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు సమాచారం.

**హైకమాండ్‌తో లాబీయింగ్**

హనుమకొండ నుంచి రెండుసార్లు పోటీ చేసిన దయాసాగర్‌రావు కూడా తనకు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని పీసీసీ అధ్యక్షుడిని, ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సునీతా ముదిరాజ్ ఢిల్లీ స్థాయిలో జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలి ద్వారా పార్టీ అధిష్ఠానంతో లాబీయింగ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా ఎవరికి వారు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తూ గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవుల కోసం గట్టిగా పోటీ పడుతున్నారు.

**ఈ అంశాలను పరిశీలించనుంది**

ఇదిలా ఉండగా ఈ పదవుల భర్తీ కోసం పార్టీ పరంగానూ కసరత్తు మొదలైంది. సామాజిక సమీకరణాలు, పార్టీకి చేసిన సేవలు, సీనియారిటీ, యువతకు అవకాశం, మహిళా ప్రాతినిధ్యం తదితర అంశాలను రాష్ట్ర నాయకత్వం పరిశీలించాల్సి వస్తోంది. పార్టీకి చేసిన సేవలతో పాటు సామాజిక, రాజకీయ సమతుల్యతకు ప్రాధాన్యం దక్కే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎమ్మెల్సీ పదవుల భర్తీ రాబోయే రాజకీయ సమీకరణాలకు దిశానిర్దేశం చేసే నియామకాలుగా మారే అవకాశం ఉంది. దీంతో భారీ ఎత్తున పోటీ నెలకొన్నప్పటికీ ఎవరికి అవకాశం దక్కుతుంది? ఏ సామాజిక వర్గానికి ప్రాధాన్యం ఇస్తారు? సీనియర్లకా? జూనియర్లకా? మహిళలకా? ఇలా సవాలక్ష ప్రశ్నలతో ఆశావహులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

# భూ వివాద రహిత తెలంగాణే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

పెంచడంతోపాటు పారదర్శకత, కచ్చితత్వానికి పెద్దపీట వేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం రాష్ట్రాన్ని 7 జోన్లుగా విభజించి, పర్యవేక్షణకు 14 మంది అధికారులను నియమించారు. తొలి దశలో 2,768 గ్రామాల్లో సర్వే చేపట్టగా ఇప్పటివరకు 245 గ్రామాల్లో పూర్తయినట్లు మంత్రి వెల్లడించారు. నవంబర్ చివరి నాటికి తొలి దశ సర్వే పూర్తి చేయాలని అధికారులకు లక్ష్యంగా నిర్దేశించారు. సర్వే పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు హైదరాబాద్‌లో ప్రత్యేక డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఎవరైనా అధికారులు రీసర్వే పేరుతో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు.

**నవంబర్ నాటికి తొలి దశ పూర్తి చేయాలని లక్ష్యం**

భూవివాద రహిత తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర భూ పునఃసర్వేను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా భూ రీసర్వేను వేగంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో ఇవాళ సర్వే పర్యవేక్షణకు నియమించిన అధికారులతో మంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రతి దశలోనూ నాణ్యతను నిర్ధారించాలని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో 2,768 గ్రామాల్లో రీసర్వే కొనసాగుతోందని, ఇప్పటివరకు 245 గ్రామాల్లో పూర్తయిందని మంత్రి వెల్లడించారు. నవంబర్ చివరి నాటికి తొలి దశను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పిన మంత్రి మొత్తం



సమగ్ర భూ పునఃసర్వేను ఏడాదిన్నరలో ముగించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

**మండలానికి 2 సర్వే బృందాలు**

భూ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు రాష్ట్రాన్ని 7 జోన్లుగా విభజించి, ఒక్కో జోన్‌కు రెవెన్యూ, సర్వే విభాగాల నుంచి ఇద్దరు చొప్పున 14 మంది అధికారులను నియమించారు. ప్రతి మండలంలో కనీసం 2 రెవెన్యూ గ్రామాల్లో సర్వే చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. ఇందుకోసం ప్రతి మండలానికి 2 సర్వే బృందాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా లైసెన్స్‌డ్ సర్వేయర్‌తోపాటు జీపీవో, డిప్యూటీ తహసీల్దార్ లేదా ఆర్ఐ లేదంటే ఇతర సిబ్బంది ఈ బృందాల్లో ఉంటారు.

**చిన్న పొరపాటుకు కూడా తావుండకూడదు**

సర్వే జరుగుతున్న గ్రామాల్లో తహసీల్దార్లు ప్రతిరోజూ పర్యటించాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. రోజువారీగా ఎన్ని ఎకరాలు, ఎన్ని సర్వే నంబర్లు పూర్తయ్యాయి? ఎన్ని గ్రామాల్లో పనులు కొనసాగుతున్నాయి? ప్రజల నుంచి ఎలాంటి స్పందన వస్తోంది? క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఎదురవుతున్నాయా? అనే వివరాలను సేకరించాలని సూచించారు. చిన్న పొరపాటుకు కూడా తావులేకుండా సర్వే నిర్వహించాలని, భవిష్యత్తులో మళ్లీ భూ వివాదాలు తలెత్తకుండా రికార్డులను కచ్చితంగా రూపొందించాలని మంత్రి స్పష్టం చేశారు.

**డాష్‌బోర్డును ఏర్పాటు చేయాలి**

రీసర్వే పురోగతిని రాష్ట్రస్థాయి నుంచి పర్యవేక్షించేందుకు హైదరాబాద్‌లో ప్రత్యేక డాష్‌బోర్డును ఏర్పాటు చేయాలని పొంగులేటి ఆదేశించారు. గ్రామాల వారీగా సర్వే వివరాలు, రోజువారీ పురోగతి, పనిచేస్తున్న బృందాలు, వినియోగిస్తున్న రోవర్లు, వాటి లొకేషన్ వంటి సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకునేలా సాంకేతికతను ఉపయోగించనున్నట్లు తెలిపారు. సర్వేకు అవసరమైన సిబ్బంది, రోవర్లు, సర్వర్లు, ఇతర సాంకేతిక పరికరాల కొనుగోలుకు నిధుల కొరత ఉండదని మంత్రి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను వెంటనే విడుదల చేస్తామని తెలిపారు. అదనపు రోవర్లను కొనుగోలు చేయాలని ఆదేశించారు.

**డబ్బులు వసూలు చేస్తే చర్యలు తప్పవు**

ప్రతి వారం రాష్ట్రస్థాయిలో సమీక్ష నిర్వహించాలని, ప్రతి 15 రోజులకు తాను స్వయంగా పురోగతిని పరిశీలిస్తానని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వ భూముల సర్వే సమయంలో సరిహద్దుల గుర్తింపునకు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. రీసర్వే పేరుతో ఎవరైనా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసినా, ప్రజలను ఇబ్బందులకు గురిచేసినా సహించేది లేదని హెచ్చరించారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# తెలంగాణ క్యాడర్‌లోకి అకున్ సబర్వాల్

**హైదరాబాద్ :** సీనియర్ ఐపీఎస్ అధికారి అకున్ సబర్వాల్ తిరిగి తెలంగాణ క్యాడర్‌లోకి రానున్నట్లు సమాచారం. దీంతో రాష్ట్ర పోలీసు, రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. కేంద్ర డిప్యుటేషన్ పూర్తి చేసుకున్న ఆయనకు త్వరలో కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందన్న ప్రచారం నేపథ్యంలో.. గతంలో ఆయన చేపట్టిన సంచలనాత్మక టాలీవుడ్ డ్రగ్స్ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. 2017లో హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చిన డ్రగ్స్ రాకెట్ దర్యాప్తులో అప్పటి ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గా ఉన్న అకున్ సబర్వాల్ కీలక పాత్ర పోషించారు. ఆయన నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం పలువురు సినీ ప్రముఖులను విచారించింది. అప్పట్లో ఎల్ఎస్‌డీ,ఎండీఎంఏ వంటి మాదకద్రవ్యాల సరఫరా వ్యవహారం హైదరాబాద్‌లో సంచలనం సృష్టించింది. డ్రగ్ పెడ్లర్ల అరెస్టుల అనంతరం వారి కాంటాక్ట్ లిస్టుల్లో సినీ ప్రముఖుల ఫోన్ నంబర్లు ఉన్నాయన్న అంశం ఆధారంగా పలువురికి నోటీసులు ఇచ్చి విచారించారు. అయితే కేవలం ఫోన్ నంబర్లు ఉండటం, పరిచయం ఉండటం మాత్రమే నేరానికి ఆధారం కాదని దర్యాప్తు సంస్థలు స్పష్టం చేశాయి. అప్పట్లో సినీ పరిశ్రమను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నారన్న విమర్శలను సబర్వాల్



కూడా ఖండించారు. తదుపరి దశలో ఈ కేసుల దర్యాప్తు తీరుపై పలు ప్రశ్నలు తలెత్తాయి. 2024లో ఈ వ్యవహారానికి సంబంధించిన ఆరు కేసులను తగిన ఆధారాలు లేవన్న కారణంతో కోర్టు కొట్టివేసినట్లు నివేదికలు వెల్లడించాయి. దర్యాప్తులో అనుసరించాల్సిన విధానాలు పాటించలేదని, కొన్ని కేసుల్లో సరైన సాక్ష్యాలు లేవని కోర్టు పేర్కొన్నాయి. ఇక అంతకు ముందే అకున్ సబర్వాల్ కేంద్ర సర్వీసుల్లోకి వెళ్లిపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆయన తిరిగి తెలంగాణకు రావడం సహజంగానే పాత కేసుపై ఆసక్తిని పెంచుతోంది. అయితే ఆయన రాకతో డ్రగ్స్ కేసును ప్రభుత్వం తిరిగి తెరుస్తుందనే ప్రచారం జరుగుతోంది. దాంతో పాటు ఆయనకు ఎలాంటి పోస్టింగ్ ఇస్తారన్నది కూడా చర్చనియాంశంగా మారింది. రేవంత్ సర్కార్ డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం మోపుతుండగా.. తిరిగి అదే బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందన్న చర్చ కూడా నడుస్తోంది. ఒకవేళ ఆయనకు ఆ బాధ్యతలనే అప్పగిస్తే.. అప్పటి దర్యాప్తులో నమోదైన అంశాలను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి సమీక్షిస్తుందా ? దర్యాప్తులో ప్రస్తావనకు వచ్చిన పేర్లపై మరింత లోతైన విచారణకు అవకాశం ఉంటుందా ? అప్పట్లో రాజకీయ, సినీ వర్గాల్లో చర్చకు వచ్చిన ఇతర పేర్లు ఏమైనా అధికారిక దర్యాప్తు రికార్డుల్లో ఉన్నాయా ? ఉంటే వాటి వివరాలు ప్రజలకు వెల్లడవుతాయా ? అన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మొత్తంగా అకున్ సబర్వాల్ రీఎంట్రీతో పాత డ్రగ్స్ కేసు రాజకీయ రంగు పులుముకుంటుందా, లేక ఇది కేవలం ఒక సీనియర్ అధికారి క్యాడర్ రిటర్న్‌గానే మిగిలిపోతుందా అన్నది రానున్న రోజుల్లో స్పష్టమవుతుంది. ఆయనకు లభించే పోస్టింగ్, ప్రభుత్వం తీసుకునే తదుపరి నిర్ణయాలు ఈ చర్చకు మరింత ఊతమిచ్చే అవకాశం ఉంది. ఇక అకున్ సబర్వాల్ సతీమణి సీనియర్ ఐఏఎస్ స్మితా సబర్వాల్ వ్యక్తిగత కారణాలతో లాంగ్ లీవ్‌లో ఉన్న విషయం తెలిసిందే.

## నగరంలో ట్రాఫిక్‌కు చెక్..

-మొదటిపేజీ తరువాయి

వాహనాల రాకపోకలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాగార్జున సర్కిల్ నుంచి జూబ్లీ చెక్‌పోస్టు వరకు ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ముంబై తరహాలో ఏడాదిలోపే నిర్మాణ పనులు పూర్తి చేసే సాంకేతిక పరిజ్ఞానంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్-ముంబై బుల్లెట్ ట్రైన్‌కు సమాంతరంగా రేడియల్ రోడ్డు నిర్మాణం చేపట్టే అంశాన్ని పరిశీలించి, సాధ్యాసాధ్యాలపై నివేదిక రూపొందించాలని ఆదేశించారు. అదేవిధంగా రీసైకిల్డ్ నీటి వినియోగాన్ని పెంచేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. రోజుకు 500 ఎంఎల్‌డీ రీసైకిల్డ్ వాటర్‌ను వినియోగంలోకి తీసుకొచ్చే అంశంపై దృష్టి సారించాలని, అలాగే, ఫ్యూచర్ సిటీ, డేటా సెంటర్ల అవసరాలకు ఈ నీటిని వినియోగించేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. హైరైజ్ భవనాలు, పార్కుల్లోనూ రీసైకిల్డ్ వాటర్ వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నగరంలో ప్రజా రవాణా, రహదారుల అభివృద్ధి, నీటి నిర్వహణకు సంబంధించి సమగ్ర ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని సీఎం ఆదేశించారు.

## కిటకిటలాడుతున్న బస్టాండ్‌లు

-మొదటిపేజీ తరువాయి

ప్రయాణికుల సౌకర్యం కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటుచేసింది. రాష్ట్రవ్యాప్తంగా 7 వేల ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ఇవాళ్టి నుంచి ఈనెల 18న తేదీ వరకు వివిధ జిల్లాలకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. ఈనెల 20వ తేదీ నుంచి 26 వరకు ప్రయాణికుల తిరుగు ప్రయాణం కోసం బస్సులను ఏర్పాటు చేయనుంది.

దసరాకు ప్రభుత్వం ఈ నెల 10 నుంచి 22 వరకు పాఠశాలలకు సెలవులను ప్రకటించింది. తెలంగాణలో ఎంగిలిపూల బతుకమ్మతో రేపటి నుంచి బతుకమ్మ పండుగ ప్రారంభం కానుంది. ఈనెల 18వ తేదీన సద్దుల బతుకమ్మ వేడుకలతో ఈ వేడుకలు ముగియనున్నాయి. ప్రభుత్వ పరంగానూ బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటుచేసినట్లు ఇటీవల మంత్రి సీతక్క తెలిపారు. ప్రభుత్వం తరపున 18న హైదరాబాద్? ట్యాంక్?బండ్?పై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల మధ్య వేడుకలు జరగనున్నాయి.

**30 మంది ఉంటే నేరుగా మీ ప్రాంతానికే బస్సులు**

పండుగ సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా భారీగా బస్సులను ఏర్పాటుచేసిన ఆర్టీసీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంది. విద్యార్థుల వసతి గృహ ప్రాంతాలు, కళాశాలల నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటుచేయనున్నట్లు తెలిపింది. దీంతోపాటు గేటెడ్? కమ్యూనిటీలు, టౌన్?షిప్?లు, కాలనీలకే నేరుగా బస్సులు పంపుతామని ఆర్టీసీ వెల్లడించింది. అయితే కనీసం 30 మంది ప్రయాణికులు ఉండాలని, హైదరాబాద్? నగర పరిధి వరకే ఈ సదుపాయం ఉంటుందని పేర్కొంది. ఇందుకోసం ప్రాంతాల వారీగా కూకట్?పల్లి ఆర్టీసీ డివిజన్? డిప్యూటీ రీజనల్? మేనేజర్? (9956226148), సికింద్రాబాద్? డీఆర్?ఎం (9959226142), హయత్?నగర్? డీఆర్?ఎం (9989226136), చార్మినార్? డీఆర్?ఎం (9959226129) ను సంప్రదించాలని సూచించింది.

## హైదరాబాద్ - విజయవాడ హైవే విస్తరణకు ఆమోదం

హైదరాబాద్- విజయవాడ హైవే విస్తరణకు ఆమోదం లభించిందని మంత్రి కొమటిరెడ్డి వెంకట్?రెడ్డి తెలిపారు. రూ.12 వేల 73 కోట్లతో ఈ రహదారిని ఆరు లేన్లుగా విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించడంతో పాటు.. సాంకేతిక కమిటీల ప్రక్రియ పూర్తయిందన్నారు. కేంద్ర మంత్రివర్గం ఆమోదం పెండింగులో ఉందన్న మంత్రి.. ప్రాజెక్టును వేగవంతం చేయాలని ఇటీవల కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరినట్లు తెలిపారు. తుది అనుమతులు రాగానే రెండు నెలల్లో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనుల ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు. భారీగా ట్రాఫిక్ జామ్‌తో పాటు ప్రమాదకర బ్లాక్‌స్పాట్లతో ఉన్న ఈ రహదారి విస్తరణతో.. ప్రయాణ సమయం తగ్గడంతో పాటు రోడ్ సేఫ్టీ మెరుగుపడి పారిశ్రామిక, వాణిజ్య కార్యకలాపాలు పెరుగుతాయన్నారు.

**తుదిదశలో ఆర్ఆర్ఆర్ టెండర్ల ఆమోదం!?**

అలాగే రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియ పూర్తయిందని కోమటిరెడ్డి తెలిపారు. ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం టెండర్ల ఆమోదం కూడా తుదిదశలో ఉందని ఆయన వివరించారు. సుమారు 161 కిలోమీటర్ల ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే రెండుసార్లు టెండర్లు పిలిచినప్పటికీ, భూసేకరణ పూర్తికాకపోవడంతో వాటిని రద్దు చేయాల్సి వచ్చిందన్నారు. ఇప్పుడు భూసేకరణ పూర్తయినందున మరోసారి టెండర్లు పిలిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని.. డీపీఆర్ కూడా త్వరలో పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఉత్తర భాగానికి త్వరగా అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరినట్లు చెప్పారు.

**శ్రీశైలం వరకు ఎలివేటెడ్ కారిడార్**

ఫ్యూచర్ సిటీ, పారిశ్రామిక పార్కులు, రేడియల్ రోడ్లు తదితర భవిష్యత్ మౌలిక వసతుల అభివృద్ధికి కీలకంగా మారనున్న దక్షిణ === భాగాన్ని.. కూడా ఉత్తర భాగంతో సమానంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని కోరారు. హైదరాబాద్--శ్రీశైలం ఎన్ఎచ్-765పై నల్లమల అటవీ ప్రాంతంలో మన్ననూరు నుంచి శ్రీశైలం వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. సుమారు 7 వేల 600 కోట్ల రూపాయలతో 52 కిలోమీటర్ల మేర ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ సిద్ధమైందని తెలిపారు. టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో రహదారి విస్తరణకు ఎదురవుతున్న సమస్యలకు ఈ ఎలివేటెడ్ కారిడార్ పరిష్కారంలభిస్తుందన్నారు.

## హుస్సేన్ సాగర్ టూ ప్రకాశం బ్యారేజ్ సీప్లేన్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్ నీటిపై విమానం వేగంగా దూసుకెళ్లి ఆకాశంలోకి ఎగరడం, క్షణాల్లో కృష్ణా తీరానికి చేరుకుని విజయవాడ ప్రకాశం బ్యారేజీ జలాల్లో ల్యాండ్ అవ్వడం.. వినడానికే ఎంతో అద్భుతంగా అనిపించే ఈ ఊహ త్వరలోనే నిజరూపం దాల్చేలా కనిపిస్తోంది. ఇప్పటివరకు హైదరాబాద్-విజయవాడ నగరాల మధ్య నిత్యం వేలాది మంది ప్రయాణికులు జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్ రైళ్లు, శంషాబాద్-గన్నవరం విమాన సర్వీసులపై ఆధారపడుతున్నారు. అయితే, సాధారణ రవాణా వ్యవస్థకు పూర్తి భిన్నంగా, ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ సాగే అత్యాధునిక సీప్లేన్ సేవలను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. ఈ సర్వీసులు ప్రారంభమైతే ప్రయాణ సమయం ఆదా కావడమే కాకుండా, తెలుగు రాష్ట్రాల పర్యాటక రంగానికి ఊహించని సరికొత్త ఊపు లభిస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా సాహసోపేత, జల పర్యాటకాన్ని ఇష్టపడే దేశ, విదేశీ పర్యాటకులకు ఇదొక అద్భుతమైన అనుభూతిని అందిస్తుందనడంలో సందేహం లేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి ప్రాధాన్యతనిస్తూ, నూతన పర్యాటక పాలసీని రూపొందించి భారీగా పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో ఢిల్లీ పర్యటన సందర్భంగా కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రితో భేటీ అయినప్పుడు హుస్సేన్‌సాగర్-ప్రకాశం బ్యారేజీల మధ్య సీప్లేన్ సేవల నిర్వహణ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ సమావేశం అనంతరం ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసే ప్రక్రియ ఊపందుకుంది. దీనిలో భాగంగా భారత విమానాశ్రయాల సంస్థ (ఏఏఐ)కి చెందిన ఉన్నతాధికారుల ప్రత్యేక బృందం క్షేత్రస్థాయిలో సమగ్ర అధ్యయనం చేపట్టింది. రాష్ట్ర పర్యాటకశాఖ, హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) ఉన్నతాధికారులతో కలిసి ఏఏఐ ప్రతినిధులు హుస్సేన్‌సాగర్‌లోని వివిధ ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. జల విమానాలు సురక్షితంగా నీటిపై దిగేందుకు (ల్యాండింగ్), పైకి ఎగిరేందుకు (టేకాఫ్) అవసరమైన నీటి లోతు, ఉపరితల వైశాల్యం, ప్రవాహ వేగం వంటి సాంకేతిక అంశాలను లోతుగా లెక్కించారు. దీంతోపాటు విమానం నీటిపై ప్రయాణించే మార్గం (ట్యాక్సీ పాత్), ప్రయాణికులు ఎక్కేందుకు మరియు దిగేందుకు వీలుగా జెట్టీలు, ప్యాసింజర్ టెర్మినల్ సదుపాయాలు ఎక్కడ ఏర్పాటు చేయవచ్చనే అంశాలపై సమగ్ర పరిశీలన జరిపారు. హుస్సేన్‌సాగర్‌లో చేపట్టిన క్షేత్రస్థాయి తనిఖీలకు సంబంధించిన అన్ని సాంకేతిక, పర్యావరణ వివరాలతో ఏఏఐ నిపుణుల బృందం త్వరలోనే కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదికను (డీపీఆర్ రూపంలో) సమర్పించనుంది.

# నవజాత శిశు అంబులెన్స్‌లో వైద్య సదుపాయాల తనిఖీ

**మందులు, వైద్య పరికరాలు, రికార్డుల పరిశీలన**

**అత్యవసర సమయాల్లో శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం**

**కామారెడ్డి :** వజాత శిశువులకు అత్యవసర పరిస్థితుల్లో సత్వర వైద్య సేవలు అందించేందుకు వినియోగిస్తున్న అంబులెన్స్‌లో వైద్య సదుపాయాలు, మందులు, వైద్య పరికరాలు, ఇతర అవసరమైన సామగ్రిని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధికారులు తనిఖీ చేశారు. కామారెడ్డిలో నిర్వహించిన ఈ తనిఖీలో అంబులెన్స్‌లో అందుబాటులో ఉన్న వైద్య సామగ్రితో పాటు మందుల నిల్వలు, వైద్యానికి ఉపయోగించే వస్తువులు, వాటికి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. నవజాత శిశువుల అత్యవసర వైద్య సేవల నిర్వహణలో భాగంగా అంబులెన్స్‌లో అవసరమైన అన్ని వస్తువులు అందుబాటులో ఉన్నాయా లేదా అనే అంశాలను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సంపత్ కుమార్, కామారెడ్డి కోఆర్డినేటర్ తిరుపతి అంబులెన్స్‌ను సందర్శించి తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంబులెన్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటీ) శంకర్, పైలట్ సుదర్శన్ సమక్షంలో వైద్య సామగ్రి, మందులు, ఇతర అవసరమైన వస్తువులను పరిశీలించారు. అదేవిధంగా వైద్య సేవలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి, వాటి నిర్వహణ తీరును సమీక్షించారు.





### వైద్య సామగ్రి, మందుల నిల్వలపై ప్రత్యేక పరిశీలన

నవజాత శిశువులకు అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం అందించేందుకు అంబులెన్స్‌లో ఉపయోగించే మందులు, వైద్య పరికరాలు ఎంతో కీలకమైనవి. ఈ నేపథ్యంలో అధికారులు అంబులెన్స్‌లో అందుబాటులో ఉన్న మందులు, వైద్యానికి ఉపయోగించే వస్తువులు, ఇతర అత్యవసర సామగ్రిని పరిశీలించారు. వైద్య సేవలకు అవసరమైన వస్తువులు అందుబాటులో ఉండటంతో పాటు వాటికి సంబంధించిన వివరాలు రికార్డుల్లో సక్రమంగా నమోదు అవుతున్నాయా అనే అంశాలను కూడా తనిఖీ చేశారు. అంబులెన్స్‌లో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, మందులు అత్యవసర సమయాల్లో ఉపయోగించేందుకు సిద్ధంగా ఉండటం అవసరం. ముఖ్యంగా నవజాత శిశువులకు సంబంధించిన వైద్య సేవల్లో ఏమాత్రం నిర్లక్ష్యానికి తావులేకుండా అవసరమైన సామగ్రిని అందుబాటులో ఉంచడం ప్రాధాన్యత కలిగిన అంశం. ఈ దృష్ట్యా అంబులెన్స్‌లోని వైద్య సదుపాయాలను అధికారులు పరిశీలించారు.

### రికార్డుల నిర్వహణపై సమీక్ష

అంబులెన్స్‌లో వైద్య సేవలకు ఉపయోగించే మందులు, వస్తువులు, ఇతర సామగ్రికి సంబంధించిన రికార్డులను అధికారులు తనిఖీ చేశారు. వైద్య సామగ్రి వినియోగానికి సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయడం, అవసరమైన వస్తువుల లభ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించడం, అంబులెన్స్‌ను వైద్య సేవలకు అనుగుణంగా సిద్ధంగా ఉంచడం వంటి అంశాల ప్రాధాన్యతను ఈ తనిఖీ ద్వారా గుర్తించారు. నవజాత శిశువుల ఆరోగ్య పరిరక్షణలో అత్యవసర అంబులెన్స్ సేవలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. శిశువులకు తక్షణ వైద్య సహాయం అవసరమైన సందర్భాల్లో అంబులెన్స్‌లో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, మందులు ఎంతో ఉపయోగపడతాయి. అందువల్ల అంబులెన్స్‌లోని వైద్య సదుపాయాలను క్రమం తప్పకుండా పరిశీలించడం, వైద్య సామగ్రి నిల్వలను పర్యవేక్షించడం, రికార్డులను సక్రమంగా నిర్వహించడం అవసరం.

### సిబ్బంది సమన్వయంతో మెరుగైన సేవలు

అంబులెన్స్ సేవలు సమర్థవంతంగా కొనసాగాలంటే జిల్లా స్థాయి అధికారులు, కోఆర్డినేటర్లు, వైద్య సిబ్బంది, పైలట్లు సమన్వయంతో పనిచేయడం అవసరం. ఈ నేపథ్యంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మేనేజర్ సందర్శనలో భాగంగా నిర్వహించిన తనిఖీ ప్రాధాన్యత సంతరించుకుంది. అంబులెన్స్‌లోని వైద్య సామగ్రి, మందులు, ఇతర అవసరమైన వస్తువులు, రికార్డులను పరిశీలించడం ద్వారా సేవల నిర్వహణ తీరును సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సంపత్ కుమార్, కామారెడ్డి కోఆర్డినేటర్ తిరుపతి, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ శంకర్, పైలట్ సుదర్శన్ పాల్గొన్నారు. నవజాత శిశువులకు అత్యవసర సమయాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అంబులెన్స్‌లోని వైద్య సదుపాయాలు, అవసరమైన సామగ్రి, రికార్డుల నిర్వహణను పరిశీలించడం ఈ తనిఖీ ముఖ్య ఉద్దేశంగా నిలిచింది.

# గవర్నర్ కోటాలో గుజ్జ సత్యంకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి

**సీఎం రేవంత్‌రెడ్డిని కోరిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్**

**బీసీల సంక్షేమం కోసం జాతీయ స్థాయిలో ఉద్యమాలు చేస్తున్న సామాజిక సేవకుడు**

**కామారెడ్డి :** గవర్నర్ కోటాలో సామాజిక సేవకుడు గుజ్జ సత్యంకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. బీసీల సంక్షేమం, అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న గుజ్జ సత్యంకు ఈసారి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడం ద్వారా బీసీ వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించినట్లవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడిన చింతల శంకర్ ఈ మేరకు తన విజ్ఞప్తిని వెల్లడించారు. ఈ సందర్భంగా చింతల శంకర్ మాట్లాడుతూ.. గుజ్జ సత్యం చాలాకాలంగా సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు. టెక్నో స్కూల్, హోమియో సేవల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటూ తనవంతు సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం తదితర రంగాల్లో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఆయన చురుకుగా పాల్గొంటున్నారని వివరించారు.

### బీసీల అభ్యున్నతికి నిరంతర కృషి

బీసీ వర్గాల సమస్యలు, వారి హక్కులు, సంక్షేమం కోసం గుజ్జ సత్యం జాతీయ స్థాయిలో ఉద్యమాలు నిర్వహిస్తున్నారని చింతల శంకర్ తెలిపారు. బీసీల అభివృద్ధి, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై నిరంతరం స్పందిస్తూ బీసీలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. బీసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, వారి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వ్యక్తి గుజ్జ సత్యం అని ఆయన అన్నారు. సామాజిక సేవ పట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజల మనిషిగా గుర్తింపు పొందిన గుజ్జ సత్యంకు శాసనమండలిలో అవకాశం కల్పిస్తే బీసీ వర్గాల సమస్యలను మరింత బలంగా వినిపించేందుకు అవకాశం ఏర్పడుతుందని చింతల శంకర్ అభిప్రాయపడ్డారు. బీసీల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడంతో పాటు, ఆయా వర్గాల అభివృద్ధికి అవసరమైన చర్యల కోసం కృషి చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.

### బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

సామాజికంగా వెనుకబడిన బీసీ వర్గాలకు రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని చింతల శంకర్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై అవగాహన కలిగి, సామాజిక సేవలో అనుభవం ఉన్న వ్యక్తులకు చట్టసభల్లో అవకాశం కల్పించడం ద్వారా ఆయా వర్గాల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లవచ్చని తెలిపారు. ఈ నేపథ్యంలో గుజ్జ సత్యం సేవలను, బీసీల కోసం ఆయన చేస్తున్న కృషిని గుర్తించి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయాన్ని సానుకూలంగా పరిశీలించి గుజ్జ సత్యంకు అవకాశం కల్పించాలని చింతల శంకర్ విజ్ఞప్తి చేశారు. బీసీల సంక్షేమం, సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బట్టు వెంకట రాములు, వెంకన్న, రాజేందర్, దినేష్, సంగాగౌడ్, పెంటయ్య, లింగమయ్య, సురేందర్, మహమ్మద్ ఖాసీం, భూపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.



# పూల సోయగాలతో బతుకమ్మ సంబరాలు

**రంగురంగుల పూలతో అలరించిన విద్యార్థినులు..**

**ఆటపాటలతో పాఠశాలలో పండుగ వాతావరణం**

**కామారెడ్డి :** కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లులు, గ్రామ ప్రజలు కలిసి ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థులు వివిధ రకాల రంగురంగుల పూలను తీసుకువచ్చి అందంగా బతుకమ్మలను పేర్చి పండుగకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. పూల పరిమళాలు, విద్యార్థుల ఆటపాటలు, నృత్యాలతో పాఠశాల ఆవరణ అంతా పండుగ వాతావరణం నెలకొంది.



### ప్రకృతి అందాలకు ప్రతీక బతుకమ్మ

తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, పూల అందాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ ప్రసిద్ధి చెందింది. వర్షాకాలం ముగింపు సమయంలో ప్రకృతిలో విరబూసే వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి, గౌరమ్మను పూజించడం ఈ పండుగ ప్రత్యేకత. ముఖ్యంగా తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో బతుకమ్మలను అందంగా అలంకరిస్తారు. ఒక్కో పువ్వు ఒక్కో రంగు, ఒక్కో పరిమళంతో ప్రకృతి అందాలను ప్రతిబింబిస్తుంది. వివిధ రంగుల పూలను వరుసలుగా పేర్చి బతుకమ్మను రూపొందించడం తెలంగాణ మహిళల సృజనాత్మకతకు నిదర్శనంగా నిలుస్తుంది. తంగేడు పూల పసుపు వర్ణం, గునుగు పూల ప్రత్యేక ఆకృతి, బంతి పూల నారింజ, పసుపు రంగులు, చామంతి పూల అందాలు బతుకమ్మకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. పూలను కేవలం అలంకరణకు మాత్రమే కాకుండా ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి చిహ్నాలుగా భావిస్తారు. పూలతో బతుకమ్మను పేర్చడం ద్వారా ప్రకృతిని గౌరవించడం, పూల ప్రాముఖ్యతను గుర్తించడం, సంప్రదాయాలను భావితరాలకు అందించడం జరుగుతుంది.

ఆటపాటలు.. దాండియా నృత్యాలతో సందడి

గర్గుల్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో విద్యార్థులు సంప్రదాయబద్ధంగా పూలను సేకరించి బతుకమ్మలను పేర్చారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా సంబరాలు చేసుకున్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు, దాండియా ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల ఉత్సాహభరితమైన నృత్యాలు, సంప్రదాయ పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల తల్లులు, ఉపాధ్యాయులు కూడా వేడుకల్లో భాగస్వాములై పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.



### సంప్రదాయాల పరిరక్షణకు పాఠశాలలే వేదికలు

విద్యతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయి. బతుకమ్మ పండుగ విశిష్టత, పూల ప్రాధాన్యత, ప్రకృతి పరిరక్షణ ఆవశ్యకతను చిన్నతనం నుంచే విద్యార్థులకు తెలియజేయడం ద్వారా మన సంప్రదాయాలను భావితరాలకు అందించవచ్చు. పండుగలు సామాజిక ఐక్యతను పెంపొందించడంతోపాటు గ్రామీణ సంస్కృతి, సోదరభావం, పరస్పర ఆప్యాయతలను చాటిచెబుతాయి. గర్గుల్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు విద్యార్థుల్లో ఆనందాన్ని నింపడంతోపాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల మక్కువను పెంచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలి



**చెడు వ్యసనాలకు, సైబర్ మోసాలకు దూరంగా ఉండాలి**

**సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలి..**

**పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన**



**కామారెడ్డి,** విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, ఈ దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో చదువుతూ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పోలీసు అధికారులు సూచించారు. యువత చెడు వ్యసనాలకు, మాదకద్రవ్యాలకు, సైబర్ మోసాలకు దూరంగా ఉంటూ సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాను విచక్షణతో వినియోగించాలని, తెలియని వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని, చిన్న వయస్సులోనే తప్పుదోవ పట్టించే అలవాట్లకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.

కామారెడ్డి జిల్లా దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీదేవి గార్డెన్‌లో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని పోలీస్ కళాబృందం విద్యార్థినీ, విద్యార్థులకు వివిధ సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. పాటలు, సందేశాత్మక ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో చైతన్యం నింపుతూ నేటి సమాజంలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

### ప్రేమ పేరుతో మోసాలకు గురికావద్దు

నేటి రోజుల్లో ప్రేమ పేరుతో పరిచయాలు పెంచుకొని యువతను మోసం చేసే ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, ఇలాంటి విషయాల్లో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కార్యక్రమంలో సూచించారు. సోషల్ మీడియా ద్వారా పరిచయమైన వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, చిరునామాలు, బ్యాంకు వివరాలు, ఓటీపీలు అందించవద్దని హెచ్చరించారు. తెలియని వ్యక్తులను గుడ్డిగా నమ్మకుండా, అనుమానాస్పద పరిచయాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడినా, వేధింపులకు గురిచేసినా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల సహాయం తీసుకోవాలని సూచించారు.

### మైనర్ డ్రైవింగ్‌తో ప్రమాదాలు

మైనర్ డ్రైవింగ్ వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని, వాహనం నడిపేందుకు చట్టబద్ధమైన వయస్సు వచ్చే వరకు మైనర్లు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలకు చిన్న వయస్సులోనే వాహనాలు ఇవ్వకుండా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల తమతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని వివరించారు.

### మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

మాదకద్రవ్యాల వినియోగం యువత ఆరోగ్యం, విద్య, కుటుంబ జీవితం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని పోలీస్ కళాబృందం సభ్యులు వివరించారు. స్నేహితుల ఒత్తిడికి లోనై చెడు అలవాట్లకు బానిసలు కావద్దని, ఎవరైనా మాదకద్రవ్యాల వినియోగానికి ప్రోత్సహించినా, వాటి సరఫరాకు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. మంచి స్నేహాలను ఎంచుకుంటూ క్రీడలు, విద్య, సామాజిక సేవ వంటి సానుకూల కార్యక్రమాలపై ఆసక్తి పెంచుకోవాలని తెలిపారు.

### సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయడం, తెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పడం, నకిలీ బహుమతులు, ఉద్యోగాల పేరుతో వచ్చే సందేశాలను నమ్మడం వల్ల ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందని వివరించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని బహిరంగంగా పంచుకోవద్దని, నకిలీ ఖాతాలు, తప్పుడు ప్రచారాలు, ఆన్‌లైన్ వేధింపుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని తెలిపారు.

### మహిళల భద్రత, పోక్సో చట్టంపై అవగాహన

మహిళలు, బాలికల భద్రతకు పోలీస్ శాఖ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని కార్యక్రమంలో వివరించారు. మహిళలను వేధించడం, అసభ్యంగా ప్రవర్తించడం, సోషల్ మీడియా ద్వారా ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలు చట్టవిరుద్ధమని తెలిపారు. బాలలపై లైంగిక నేరాల నిరోధానికి ఉద్దేశించిన పోక్సో చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలలు తమకు ఎదురయ్యే ఇబ్బందులను దాచిపెట్టకుండా నమ్మకమైన పెద్దలకు తెలియజేయాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల సమస్యలను శ్రద్ధగా వినాలని సూచించారు. ఈ సందర్భంగా షీ టీమ్ విధులు, మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను డబ్ల్యూపీసీ సౌజన్య విద్యార్థులకు వివరించారు. మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.

### పాటలు, ప్రదర్శనలతో చైతన్యం

పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, ఆయన బృందం పాటలు, సందేశాత్మక ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించారు. సాధారణ ఉపన్యాసాలకు భిన్నంగా కళారూపాల ద్వారా వివిధ సమస్యలను వివరించడంతో విద్యార్థులు ఆసక్తిగా కార్యక్రమంలో పాల్గొన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండటం, తల్లిదండ్రులు, అధ్యాపకుల సూచనలు పాటించడం, చదువుపై ఏకాగ్రత కలిగి ఉండటం, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవడం వంటి అంశాలను వివరించారు. మూఢనమ్మకాలకు లోనుకాకుండా ప్రతి విషయాన్ని వివేచనతో ఆలోచించాలని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించేందుకు కష్టపడి చదవడంతో పాటు మంచి నడవడిక, క్రమశిక్షణ, మానవీయ విలువలను అలవర్చుకోవాలని తెలిపారు. చిన్న వయస్సులో చేసే తప్పులు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని, ప్రతి అడుగు ఆలోచించి వేయాలని హితవు పలికారు.

### అత్యవసర సమయాల్లో హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలి

అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం కోసం డయల్ 112ను సంప్రదించాలని, సైబర్ ఆర్థిక మోసాలకు గురైతే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని 1908 నంబర్‌కు, మహిళల భద్రతకు సంబంధించిన సహాయం కోసం షీ టీమ్ నంబర్ 8712686094ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు, కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. యువతలో చట్టాలపై అవగాహన పెంపొందించడం, సైబర్ నేరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తెలియజేయడం, మహిళలు, బాలల భద్రతపై చైతన్యం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది.

బిజినెస్

# జీఎస్టీ కొత్త రూల్స్.. రియల్ ఎస్టేట్‌కు రిలీఫ్ ఇదే..

## భారత్‌లో టెస్లా దూకుడు.. మరో నగరంలో కొత్త సెంటర్!




అమెరికాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత్‌లో తన కార్యకలాపాలను విస్తరించడంతో సన్నద్ధమైంది. ఇందులో భాగంగానే.. కంపెనీ తాజాగా నోయిడాలో కొత్త ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. అక్టోబర్ 9న విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. నోయిడాలోని సెక్టార్ 98లో ఉన్న స్కైమార్క్ వన్‌లో కొత్త ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభించనుంది. అయితే.. ఇది ఎప్పటి నుంచి అందుబాటులోకి వస్తుందనే విషయాన్ని సంస్థ అధికారికంగా వెల్లడించలేదు. ఇప్పటికే ఢిల్లీ, గురుగ్రామ్‌లలో ఎక్స్‌పీరియన్స్ సెంటర్లను ప్రారంభించిన టెస్లా.. తాజాగా నోయిడాలో మరో కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా దేశ రాజధాని ప్రాంతంలో తన ఉనికిని మరింత బలోపేతం చేసుకోవాలని చూస్తోంది. ఈ కేంద్రం ద్వారా నోయిడా, ఢిల్లీ, గురుగ్రామ్ పరిసర ప్రాంతాల వినియోగదారులకు టెస్లా కార్లను మరింత చేరువ చేయనుంది. నోయిడాలో ఏర్పాటు చేయనున్న ఈ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రధానంగా కార్ల విక్రయాలకు సంబంధించిన సేవలను అందిస్తుంది. ఇక్కడికి వెళ్లే కస్టమర్లు టెస్లా కార్లను ప్రత్యక్షంగా చూసే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా.. తమకు నచ్చిన కారును టెస్ట్ డ్రైవ్ చేసి, అక్కడి నుంచే ఆర్డర్ కూడా చేసుకోవచ్చు. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే ఢిల్లీలోని ఏరోసిటీ, గురుగ్రామ్‌లోని సోహ్నా రోడ్‌తో పాటు నోయిడాలోని సెక్టార్ 98లో టెస్లాకు మూడు విక్రయ కేంద్రాలు ఉంటాయి.

## బంగారం, వెండి ధరలు మళ్లీ పైకి

**ఢిల్లీ:** బంగారం, వెండి ధరలు మళ్లీ పుంజుకొంటున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో వరుసగా రెండో రోజూ బంగారం ధరలు పెరిగాయి. 10 గ్రాముల మేలిమి పసిడి ధర శుక్రవారం ఒక్కరోజే రూ.1900 పెరిగి మళ్లీ రూ.1.54 లక్షలకు చేరింది. వెండి సైతం కిలోకు రూ.4,500 పెరిగి రూ.2,28,500కు చేరిందని ఆలిండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. శుక్రవారం రాత్రి 7 గంటల సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారం ధర 1,54,270 వద్ద కొనసాగుతుండగా.. వెండి కిలో రూ.2.29 లక్షలు పలుకుతోంది. అటు అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం 4,194 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. వెండి ఔన్సు 61 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ద్రవ్యోల్బణ భయాలున్నప్పటికీ ఇటీవల గరిష్ఠాల నుంచి డాలరు విలువ క్షీణించడంతో పసిడికి మళ్లీ డిమాండ్ ఏర్పడిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. రూపాయి విలువ క్షీణత వల్ల దేశీయంగా వీటి ధరలు మరింత పెరుగుతున్నాయని చెబుతున్నారు.



ఇటీవల సమావేశమైన జీఎస్టీ కౌన్సిల్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. నిబంధనల సరళీకృతం, పన్ను వివాదాల పరిష్కా రాన్ని వేగవంతం చేయడం, వ్యాపారాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ను సులభతరం చేయడం లక్ష్యంగా పలు సంస్కరణలను ప్రతిపాదించింది. రిజిస్ట్రేషన్ వివరాల్లో కొన్ని మార్పులకు వ్యవస్థ ఆధారిత ఆమోదాలు, పన్ను నోటీసులు--ఉత్తర్వుల జారీలో మెరుగైన విధానాలు సహా పలు అంశాలపై నిర్ణయాలు తీసుకుంది. ఈ మార్పులు ముఖ్యంగా అనేక రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహించే సంస్థలకు, రియల్ ఎస్టేట్ డెవలపర్లకు ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది.

### రిజిస్ట్రేషన్లలో అధికారుల జోక్యం తగ్గింపు

జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శకత పెంచేందుకు, దరఖాస్తుల పరిశీలనను సులభతరం చేసేందుకు కౌన్సిల్ పలు మార్పులను సిఫార్సు చేసింది. ఏయే పత్రాలు సమర్పించాలి, దరఖాస్తులో ఏ వివరాలు ఇవ్వాలి అనే అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందుబాటులోకి తీసుకురానుంది. ఆన్‌లైన్ పోర్టల్‌లో డ్రాప్‌డౌన్ ఎంపికలు, సూచనలు, సులభమైన నావిగేషన్ వంటి సదుపాయాలను మెరుగుపరచనుంది. దీంతో దరఖాస్తుల్లో తప్పులు, అనవసర ప్రశ్నలు, తిరస్కరణలు తగ్గే అవకాశం ఉంది. రిజిస్ట్రేషన్ వివరాల్లో మార్పులకు కూడా వ్యవస్థ ఆధారిత ఆమోదాలను సిఫార్సు చేసింది. సాధారణంగా ప్రధాన వ్యాపార స్థలం వివరాలు మినహా ఇతర వివరాల సవరణలను పోర్టల్ ద్వారానే ఆమోదించే విధానం ప్రతిపాదించింది. ప్రత్యేక ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్ విధానంలో ఉన్నవారికి ప్రధాన వ్యాపార స్థలం వివరాల మార్పులకూ ఈ సదుపాయం వర్తించనుంది. వ్యాపారాన్ని నిలిపివేసే సంస్థలకు రిజిస్ట్రేషన్ రద్దు ప్రక్రియను కూడా సులభతరం చేయాలని నిర్ణయించింది. పెండింగ్ రిటర్నులు దాఖలు చేసి, బకాయిలు చెల్లించిన తర్వాత నిర్దేశిత అర్హతల మేరకు రద్దు దరఖాస్తులను వ్యవస్థే ఆమోదించే విధానాన్ని తీసుకురానుంది.

### రియల్ ఎస్టేట్ సంస్థలకు ప్రయోజనం

బెంగళూరుకు చెందిన డెవలపర్ ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో ప్రాజెక్టు చేపట్టినా, ముంబైకి చెందిన సంస్థ ఇతర రాష్ట్రాల్లో విస్తరించినా ఆయా రాష్ట్రాల్లో పన్ను రిజిస్ట్రేషన్లు, అనుసరణ ప్రక్రియలను నిర్వహించాల్సి ఉంటుంది. కొత్త మార్పులతో రిజిస్ట్రేషన్ వివరాల సవరణలు, అధికారులతో సంప్రదింపుల కోసం పట్టే సమయం తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉమ్మడి అభివృద్ధి ఒప్పందాలు (జేడీఏలు), అభివృద్ధి హక్కుల బదిలీ (టీడీఆర్), నిర్మాణ ప్రాజెక్టుల్లో ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) వంటి అంశాలపై పన్ను వివాదాలను తగ్గించేందుకు కౌన్సిల్ ప్రతిపాదించిన మార్గదర్శకాలు ఉపయోగపడవచ్చు. అయితే ఈ మార్పులు అన్ని వివాదాలకు స్వయంచాలకంగా పరిష్కారం చూపుతాయని కాదు. పన్ను విధానం, సంబంధిత లావాదేవీల స్వభావం, వర్తించే నిబంధనల ఆధారంగా వివాదాల పరిష్కారం ఆధారపడి ఉంటుంది.

### పన్ను నోటీసులు, జరిమానాలపై కొత్త నిబంధనలు

జీఎస్టీ కింద డిమాండ్ నోటీసులు, తీర్పు ఉత్తర్వులు, అప్పీల్ ఉత్తర్వుల జారీలో ఏకరీతి విధానాన్ని తీసుకురావాలని కౌన్సిల్ సిఫార్సు చేసింది. నోటీసులు సకాలంలో జారీ చేయడం, వాటిలో సరైన వివరాలు పొందుపరచడం, మోసం లేదా వాస్తవాలను ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టారనే ఆరోపణలకు తగిన ఆధారాలు చూపడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనుంది. పన్ను చెల్లింపుదారులకు తమ వాదన వినిపించే అవకాశం కల్పించడం సహా సహజ న్యాయ సూత్రాలను పాటించాలని సూచించింది. సాధారణ జరిమానా గరిష్ఠ పరిమితిని రూ.25,000 నుంచి రూ.10,000కు తగ్గించాలని సిఫార్సు చేసింది. అలాగే, జీఎస్టీ కింద షోకాజ్ నోటీసులు జారీ చేయడానికి మొత్తం పన్ను మొత్తం కనీసం రూ.10,000 ఉండాలని ప్రతిపాదించింది. మోసం లేని కేసుల్లో నిర్ణీత గడువులో పన్ను, వడ్డీ చెల్లిస్తే జరిమానాను 5 శాతానికి తగ్గించే ప్రతిపాదన కూడా ఉంది. ఈ మార్పులు చిన్న మొత్తాల వివాదాలు, అనవసరమైన న్యాయపరమైన ప్రక్రియలను తగ్గించేందుకు దోహదపడవచ్చు.

### జీఎస్టీ అరెస్టు అధికారాల తొలగింపునకు సిఫార్సు

పన్ను చెల్లింపుదారులకు మరింత ఊరటనిచ్చేలా జీఎస్టీ చట్టంలోని అరెస్టు నిబంధనలను తొలగించాలని కౌన్సిల్ సిఫార్సు చేసింది. దీనితో పాటు క్రిమినల్ ప్రాసిక్యూషన్ ప్రారంభించేందుకు అవసరమైన పన్ను ఎగవేత మొత్తపు పరిమితిని రూ.1 కోటి నుంచి రూ.5 కోట్లకు పెంచాలని ప్రతిపాదించింది. పన్ను ఎగవేతను అరికట్టే చర్యలను పూర్తిగా తొలగించడం కాకుండా, తీవ్రమైన మోసాలపై చర్యలు కొనసాగిస్తూ సాధారణ వ్యాపార కార్యకలాపాల్లో అనవసరమైన కఠినత్వాన్ని తగ్గించడం ఈ మార్పుల ఉద్దేశం.

**ఎప్పటి నుంచి అమల్లోకి వస్తాయి?**

అక్టోబర్ 8న జీఎస్టీ కౌన్సిల్ ప్రకటించినవి ప్రధానంగా చట్ట సవరణలు, నిబంధనల మార్పులకు సంబంధించిన సిఫార్సులు. వీటిని అమలు చేయడానికి అవసరమైన చట్టపరమైన, నోటిఫికేషన్ ప్రక్రియలను పూర్తి చేయాల్సి ఉంటుంది. పన్ను రిటర్నుల్లో బాధ్యతలు, ఐటీసీ వివరాల సవరణలకు సంబంధించిన కొన్ని మార్పులను 2027 ఏప్రిల్ నుంచి అమలు చేయాలని కౌన్సిల్ సిఫార్సు చేసింది.

# శతకంతో రెచ్చిపోయిన హోప్

## 250 పరుగుల టార్గెట్‌ను ఊదేసిన విండీస్, భారత్ ఫ్యూజులు ఔట్!




రాంచీ వేదికగా టీమిండియాతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో వెస్టిండీస్ ఆరు వికెట్ల తేడాతో సంచలన విజయాన్ని సాధించింది. భారత్ విధించిన 250 పరుగుల భారీ లక్ష్యాన్ని విండీస్ 18.3 ఓవర్లలోనే ఛేదించడం విశేషం. కెప్టెన్ షెయ్ హోప్ (45 బంతుల్లో 102 నాటౌట్, 6 ఫోర్లు, 9 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. హోప్‌కు తోడు రూథర్‌ఫోర్డ్ (37 బంతుల్లో 84, 7 ఫోర్లు, 7 సిక్సర్లు) విధ్వంసం సృష్టించగా, ఆఖర్లో రొమారియో షెపర్డ్ (13 బంతుల్లో 34 నాటౌట్, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరుపులు తోడయ్యాయి. భారత బౌలర్లలో మయాంక్ యాదవ్ 3 వికెట్లు తీయగా, కుల్దీప్ యాదవ్ ఒక వికెట్ పడగొట్టాడు.

అంతకముందు టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 249 పరుగుల భారీ స్కోరు చేసింది. గత నాలుగు మ్యాచ్‌ల్లో సింగిల్ డిజిట్‌కే పరిమితమైన ఓపెనర్ సంజూ శాంసన్ (41 బంతుల్లో 82, 9 ఫోర్లు, 4 సిక్సర్లు) భారీ ఇన్నింగ్స్‌తో అలరించగా, ఇషాన్ కిషన్ (22 బంతుల్లో 43, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) దనాధన్ ఆటతీరును ప్రదర్శించాడు.

చివర్లో శ్రేయస్ అయ్యర్ (17 బంతుల్లో 40; 3 ఫోర్లు, 3 సిక్సర్లు) గత మ్యాచ్ ఫామ్‌ను కంటిన్యూ చేయగా, తిలక్ వర్మ (18 బంతుల్లో 44 నాటౌట్; 3 ఫోర్లు, 3 సిక్సర్లు) ఆకట్టుకున్నాడు. విండీస్ బౌలర్లలో రోస్టన్ చేజ్ మూడు వికెట్లు తీయగా, షమర్ స్ప్రింగర్ రెండు వికెట్లు తీశాడు. దీంతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఇరుజట్లు 1-1తో సమంగా నిలిచాయి. ఇరుజట్ల మధ్య మూడో టీ20 ఆదివారం జరగనుంది.

తద్వారా వెస్టిండీస్ తమ టీ20 చరిత్రలోనే అత్యధిక పరుగుల టార్గెట్‌ను విజయవంతంగా ఛేదించి ప్రపంచ రికార్డు నెలకొల్పింది. గతంలో 2015లో దక్షిణాఫ్రికా విధించిన 236 పరుగుల లక్ష్యాన్ని 19.2 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి ఛేదించడమే ఇప్పటివరకు ఆ జట్టుకు అత్యుత్తమంగా ఉండేది. తాజాగా టీమిండియాపై 250 పరుగుల టార్గెట్‌ను ఛేదించి ప్రపంచ రికార్డు నెలకొల్పింది. 2024లో ఇంగ్లండ్ విధించిన 221 పరుగుల టార్గెట్‌ను 5 వికెట్లు కోల్పోయి 19 ఓవర్లలోనే ఛేదించింది.

ఇక 2016లో ముంబై వేదికగా టీమిండియా విధించిన 196 పరుగుల లక్ష్యాన్ని వెస్టిండీస్ 19.4 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి అందుకుంది. 2017లో కింగ్‌స్టన్ వేదికగా భారత్ విధించిన 194 పరుగుల లక్ష్యాన్ని 18.3 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి ఛేధించడం విశేషం.

ఇక అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో చేజింగ్‌లో వెస్టిండీస్ ఛేదించిన 250 పరుగుల లక్ష్యం రెండో అత్యుత్తమం. 2023లో ఇదే వెస్టిండీస్‌పై సౌతాఫ్రికా 259 పరుగుల లక్ష్యాన్ని 4 వికెట్లు కోల్పోయి ఛేదించడం ఇప్పటికీ ప్రపంచ రికార్డుగానే ఉంది.

## పాక్‌తో మ్యాచ్; బరిలో భారత దిగ్గజ క్రికెటర్ల కుమారులు!




ఒమన్ వేదికగా నవంబర్ 5 నుంచి 14 మధ్య అండర్-19 ఆసియా కప్ జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నీకి భారత యువ జట్టును ఎంపిక చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ దిగ్గజాలు రాహుల్ ద్రవిడ్ కుమారుడు అన్వయ్ ద్రవిడ్, వీరేంద్ర సెహ్వాగ్ కుమారుడు ఆర్యవీర్ సెహ్వాగ్‌లు ఈ టోర్నీలో ఆడే అవకాశమున్నట్లు తెలుస్తోంది. టోర్నీకి ఇంకా జట్టును ప్రకటించనప్పటికీ ఈ ఇద్దరు ఆడడం ఖాయంగా కనిపిస్తోంది. ఇటీవలే సొంతగడ్డపై ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగిన యూత్ వన్డే సిరీస్‌లో అన్వయ్, ఆర్యవీర్‌లు అదరగొట్టారు. ఈ ఇద్దరు రాణించడంతో భారత యువ జట్టు 3-0తో సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. ఇక ఆసియా కప్‌లో గ్రూప్ దశలో భారత యువ జట్టు పాకిస్తాన్, నేపాల్, యూఏఈతో మ్యాచ్‌లు ఆడనుంది. ఒకవేళ ఆర్యవీర్, అన్వయ్‌లు ఎంపికైతే మాత్రం గతంలో వీరిద్దరి తండ్రులు కలిసి పాకిస్తాన్‌ను చీల్చి చెండాడినట్లే.. ఇప్పుడు వారి కుమారులు కూడా అదే పాక్‌పై తమ ప్రతాపం చూపించాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఇక ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ నవంబర్ 8న జరగనుంది. గత ఆసియా కప్‌లో అందరి కళ్లు వైభవ్ సూర్యవంశీ, ఆయుశ్ మహాత్రేపై ఉన్నట్లే ఈసారి ఆసియా కప్‌లో ఆర్యవీర్, అన్వయ్‌లు సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారనున్నారు. అయితే 2025 అండర్-19 ఆసియా కప్ ఫైనల్లో పాకిస్తాన్ 191 పరుగుల భారీ తేడాతో భారత్‌ను చిత్తు చేసి ట్రోఫీ ఎగరేసుకుపోయింది. అయితే 2026 అండర్-19 ప్రపంచకప్ ఫైనల్లో పాకిస్తాన్‌పై గెలిచిన భారత్ ప్రతీకారం తీర్చుకుంది.

స్పోర్ట్స్

## సౌతాఫ్రికా బౌలర్ల విజృంభణ.. ఆసీస్‌ను రక్షించిన బ్యాడ్‌లైట్




డర్బన్ వేదికగా సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో మొదటిరోజు ఆట ముగిసింది. వెలుతురులేమి కారణంగా రెండు సెషన్లు పూర్తయిన తర్వాత ఆటను నిలిపివేశారు. అయితే తొలిరోజు ఆటలో సౌతాఫ్రికా బౌలర్లు చెలరేగారు. దీంతో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో రోజు ముగిసే సమయానికి ఆరు వికెట్లు నష్టపోయి 187 పరుగులు చేసింది. మాట్ రెన్‌షా (46 నాటౌట్), కెప్టెన్ పాట్ కమిన్స్ (33 నాటౌట్) క్రీజులో ఉన్నారు. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో జాన్సెన్, వియాన్ ముల్డర్, నోర్జే తలా 2 వికెట్లు తీశారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియాకు ఏ దశలోనూ కలిసిరాలేదు. ఓపెనర్లిద్దరు తొందరగానే పెవిలియన్ చేరగా, లబుషేన్ (37), స్మిత్ (25) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేసినప్పటికీ, భారీ స్కోర్లు చేయడంలో విఫలమయ్యారు. ఆ తర్వాత వచ్చిన వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ (14), బ్యూ వెబ్‌స్టర్ (4) కూడా తొందరగానే పెవిలియన్ చేరడంతో 124 పరుగుల వద్ద ఆరు వికెట్లు కోల్పోయింది. ఇక అంతకముందు పదేళ్ల తర్వాత జట్టులోకి వచ్చిన ఆస్ట్రేలియా ఓపెనర్ నిక్ మాడిసన్ 33 బంతులాడి పరుగులేమి చేయకుండానే డకౌట్‌గా వెనుదిరిగాడు. దీంతో టెస్టు క్రికెట్‌లో లాంగెస్ట్ డకౌట్ (బంతుల పరంగా) అయిన మూడో బ్యాటర్‌గా నిలిచాడు. ఇక స్టీవ్ స్మిత్ ఆసీస్ దిగ్గజం స్టీవ్ వా రికార్డును బద్దలుకొట్టి టెస్టు క్రికెట్‌లో ఆసీస్ తరపున అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో మూడో స్థానానికి చేరుకున్నాడు.

# 'ఇరుముడి' తర్వాత రవితేజ సినిమా ఇదే!



మాస్ మహారాజా రవితేజ అభిమానులకు మరో ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చేసింది. తన తదుపరి సినిమాపై వస్తున్న వార్తలకు చిత్రబృందం అధికారిక ప్రకటనతో తెరదించింది. యువ దర్శకుడు వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో రవితేజ తన 78వ సినిమా చేయబోతున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన వివరాలను నిర్మాణ సంస్థ బ్రిడ్స్ ప్రొడక్షన్స్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది.

**రవితేజ -- వివేక్ ఆత్రేయ కాంబోలో**

రవితేజ కెరీర్‌లో 78వ చిత్రంగా తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌కు (=78) వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహించనున్నారు. లక్ష్మణ్, శ్రీనిరావు ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. కొంతకాలంగా ఈ కాంబినేషన్‌పై ప్రచారం జరుగుతుం డగా.. తాజాగా నిర్మాణ సంస్థ అధికారిక ప్రకటనతో ఈ వార్తలకు బలం చేకూరింది. ఈ సినిమాకు సంబంధించిన టైటిల్‌ను అక్టోబరు 11న ప్రకటించనున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

కథానాయిక ఎవరు?

ఈ చిత్రంలో రవితేజ సరసన నటించబోయే కథానాయిక ఎవరు? ఇతర కీలక పాత్రల్లో ఎవరెవరు కనిపించను న్నారు? అనే విషయాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. టైటిల్ ప్రకటనతో పాటు సినిమా గురించి మరిన్ని వివరాలు వెల్లడవుతాయా? అన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. దర్శకుడు వివేక్ ఆత్రేయ తనదైన కథాకథ నంతో ఈ చిత్రాన్ని ఎలా తెరకెక్కించనున్నారో చూడాలి

# రామ్ చరణ్ కీలక నిర్ణయం.. బాలీవుడ్ దర్శకుడికి నో చెప్పారా?



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. 'ఆర్ఆర్ఆర్'తో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఆయన, తన తదుపరి సినిమాల విషయంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. కథల ఎంపిక నుంచి దర్శకుల వరకు ప్రతి విషయంలోనూ ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ బాలీవుడ్ దర్శకుడు చెప్పిన కథకు రామ్ చరణ్ నో చెప్పారంటూ తాజాగా సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే ఈ వార్తలపై పూర్తి క్లారిటీ రావలసి ఉంది. రామ్ చరణ్, దర్శకుడు సుకుమార్ కాంబినేషన్‌కు టాలీవుడ్‌లో ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. వీరిద్దరి కలయికలో వచ్చిన 'రంగస్థలం' బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించడంతో పాటు చరణ్ నటనకు ప్రశంసలు తెచ్చిపెట్టింది. ఇప్పుడు ఈ విజయవంతమైన జోడీ మరోసారి కలిసి పనిచేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాత్కాలికంగా 'ఆర్‌సీ17'గా ప్రచారంలో ఉన్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మించనున్నట్లు సమాచారం. దసరా సందర్భంగా సినిమా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. అయితే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. తాజాగా బాలీవుడ్ దర్శకుడు అపూర్వ లఖియా, రామ్ చరణ్‌ను కలిసి ఓ కథ వినిపించారనే ప్రచారం తెరపైకి వచ్చింది. అయితే ఆ కథపై చరణ్ ఆసక్తి చూపలేదని, ప్రాజెక్టుకు అంగీకారం తెలపలేదని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం తన కెరీర్‌లో కీలకమైన దశలో ఉన్న రామ్ చరణ్, బలమైన కథలు ఉన్న సినిమాలకే ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఆయన నిజంగానే ఈ దర్శకుడి ప్రతిపాదనను తిరస్కరించారా? అందుకు కారణం ఏమిటి? అనే విషయాలపై ఇప్పటివరకు అధికారిక సమాచారం లేదు. రామ్ చరణ్, అపూర్వ లఖియా గతంలో 'జంజీర్' సినిమాతో కలిసి పనిచేశారు. అమితాబ్ బచ్చన్ నటించిన అదే పేరుతో వచ్చిన హిందీ చిత్రానికి రీమేక్‌గా ఈ సినిమా రూపొందింది. తెలుగులో 'తుఫాన్' పేరుతో విడుదలైంది. ఈ చిత్రంలో ప్రియాంకా చోప్రా కథానాయికగా నటించగా, సంజయ్ దత్, ప్రకాశ్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఈ సినిమా ఫలితం ఆయన కెరీర్‌లో ఓ చేదు అనుభవంగా మిగిలిపోయింది.



## రిలీజ్ ముందే బంపరాఫర్.. యష్‌తో డేవిడ్ రెడ్డి దర్శకుడు కొత్త సినిమా?

ఫిలిం నగర్‌లో ప్రస్తుతం ఓ సరికొత్త చర్చ జోరుగా సాగుతోంది. మంచు మనోజ్ హీరోగా బ్రిటిష్ కాలం నాటి బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న పాన్-ఇండియా పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'డేవిడ్ రెడ్డి'. ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న యువ దర్శకుడు హనుమ రెడ్డి యక్కంటి పేరు ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. అతడి తొలి సినిమా ఇంకా ప్రేక్షకుల ముందుకు రాకముందే, ఆయన పేరు కన్నడ రాకింగ్ స్టార్, పాన్-ఇండియా స్టార్ యష్‌తో ముడిపడి వినిపిస్తుండటం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. హనుమ రెడ్డి కథకు యష్ టీమ్ ఫిదా అయినట్లు తెలుస్తుంది. 'కేజీఎఫ్' 'టాక్సిక్' వంటి భారీ చిత్రాల తర్వాత యష్ చేయబోయే నెక్స్ట్ ప్రాజెక్ట్‌ల జాబితాలో హనుమ రెడ్డి సినిమా కూడా చేరిందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. కేవలం కొత్త దర్శకుడే అయినప్పటికీ, హనుమ రెడ్డి మొదటి సినిమాకే రవి బస్రూర్, ఆచార్య వేణు, సుప్రీమ్ సుందర్ వంటి టాలెంటెడ్ అగ్ర టెక్నీషియన్లను రంగంలోకి దించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ టెక్నికల్ వాల్యూస్, సినిమా టీజర్ క్రియేట్ చేసిన ఇంపాక్ట్ చూసే యష్ స్వయంగా ఈ దర్శకుడితో చర్చలు జరుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ విపరీతమైన బజ్ కేవలం సినిమాపై ఉన్న హైప్ కారణంగా పుట్టుకొచ్చిన గాసిప్ మాత్రమేనని కొందరు సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, దర్శకుడి విజన్ చూస్తుంటే కచ్చితంగా ఇది నిజమయ్యే అవకాశాలున్నాయని మరికొందరు బలంగా నమ్ముతున్నారు. ఈ క్రేజీ కాంబినేషన్‌పై అటు యష్ క్యాంప్ నుంచి కానీ, ఇటు హనుమ రెడ్డి వైపు నుంచి కానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఏది ఏమైనా, మంచు మనోజ్ లాంటి హీరోతో 'డేవిడ్ రెడ్డి' ద్వారా ఇండస్ట్రీని షేక్ చేయడానికి సిద్ధమవుతున్న హనుమ రెడ్డికి, రాబోయే రోజుల్లో ఏకంగా రాష్ట్రాలు దాటి పాన్-ఇండియా రేంజ్‌లో బిగ్ ఆఫర్స్ వస్తుండటం మాత్రం తెలుగు సినిమా రంగంలో సంచలనంగా మారింది. అసలు ఈ రూమర్ వెనుక నిజమెంత ఉందనేది తెలియాలంటే కొద్దిరోజులు వేచి చూడాల్సిందే.

# తాను కూడా తెలుగమ్మాయినే

ది రాజాసాబ్ బ్యూటీ నిధి అగర్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తెలుగు పలు సినిమాల్లో హీరోయిన్‌గా చేసింది. ఈ ముద్దుగుమ్మ గతేడాది రిలీజైన ప్రభాస్ ది రాజాసాబ్ చిత్రంలో హీరోయిన్‌గా మెప్పించింది. ప్రస్తుతం సినిమాలు లేకపోయినా.. తాజాగా ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి హాజరైంది. ఈ సందర్భంగా తనకు ఓ ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. తెలుగబ్బాయిని పెళ్లి చేసుకుంటారా? అని ఓ రిపోర్టర్ అడగడంతో దీనిపై స్పందించింది. అది తెలియదు.. మే బీ చేసుకోవచ్చంటూ సరదాగా నవ్వుతూ సమాధానమిచ్చింది. అంతేకాకుండా తనకు తెలుగు రాష్ట్రాలతో ఉన్న అనుబంధం గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తాను హైదరాబాద్‌లోనే పుట్టానని తెలిపారు. తాను కూడా తెలుగమ్మాయినేనని నిధి అగర్వాల్ స్పష్టం చేశారు. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



## శర్వానంద్ భోగి.. క్రేజీ సాంగ్ రిలీజ్

టాలీవుడ్ హీరో శర్వానంద్ బైకర్ తర్వాత నటిస్తోన్న తాజా చిత్రం భోగి. ఈ మూవీకి సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం కావడంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే టీజర్ రిలీజ్ చేయగా ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ మూవీ నుంచి క్రేజీ సాంగ్ రిలీజ్ చేశారు. ఎగిరి వరంగలేసి అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఈ పాటకు చంద్రబోస్ లిరిక్స్ అందించగా..నల్గొండ గద్దర్ నర్సన్న, కందుకూరి శంకర్‌బాబు, రేలారే గోపాల్ ఆలపించారు. ఈ సాంగ్ భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేశారు. కాగా.. ఈ చిత్రాన్ని 1960ల నాటి తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు నేపథ్య కథతో రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీకి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. పీరియాడిక్ డ్రామాగా వస్తోన్న ఈ సినిమా నవంబర్ 12న థియేటర్లలో విడుదల కానుంది.



printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512